ANDHRAJYOTHY
ఆంధ్రజ్యోతి
సూర్యాపేట
3
మంగళవారం 12 మార్చి 2024
రంజాన్ వేళలు | ఇఫ్తార్: 6.31 | సహర్: 5.04 (బుధవారం)

హెల్ప్‌లైన్ నంబర్లు

దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ టోల్‌ఫ్రీ నెంబర్ 18005728980

నల్లగొండ	: 18004251442
యాదాద్రి	: 1800 425 7106
సూర్యాపేట	: 1800 425 1972

చికెన్ ధరలు

గుడ్డు డజన్ ధర : 65

జిల్లా	లైవ్	డ్రెస్	స్కిన్‌లెస్
యాదాద్రి	రూ.134	194	221
సూర్యాపేట	రూ.130	200	230
నల్లగొండ	రూ.136	200	230

ఉష్ణోగ్రత గరిష్ఠం 35.0 । కనిష్ఠం 24.0



బ్రహ్మోత్సవ సంబురం

భక్తుల ఇలవేల్పు దైవం యాదగిరిగుట్ట లక్ష్మీనృసింహుడి తిరుకల్యాణ బ్రహ్మోత్సవాలకు మంత్రోచ్ఛరణలు, మంగళవాయిద్యాల నడుమ స్వస్తిపుణ్యాహవాచన పూజలతో వేదపండితులు సోమవారం వైభవంగా శ్రీకారం చుట్టారు. ఫాల్గుణ శుద్ధ పాడ్యమి సోమవారం నుంచి శుద్ధ ద్వాదశి ఈనెల 21వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నారు. కాగా, సోమవారం ఉదయం 10గంటలకు అర్చకబృందం, రుత్వికులు వేదోక్త పఠనాలు, ఆస్థాన విద్వాంసుల మంగళవాయిద్యాల నడుమ విశ్వక్సేనారాధన, స్వస్తిపుణ్యాహవాచన పూజలతో దేవదేవుడి తిరుకల్యాణ బ్రహ్మోత్సవాలకు తెరతీశారు. విశ్వశాంతి, లోకకల్యాణార్థం నిర్వహించే ఈ బ్రహ్మోత్సవాలను పాంచరాత్రాగమ శాస్త్రానుసారం ప్రధానాలయంలో నిర్వహించనున్నారు.

- (ఆంధ్రజ్యోతి,యాదాద్రి)

- వైభవంగా లక్ష్మీనృసింహుడి బ్రహ్మోత్సవాలకు శ్రీకారం
- శాస్త్రోక్తంగా స్వస్తిపుణ్యాహవాచనం, విశ్వక్సేనారాధన
- రాత్రి మృత్సంగ్రహణం, అంకురారోపణ పర్వాలు
- పట్టు వస్త్రాలు సమర్పించిన సీఎం రేవంత్‌రెడ్డి దంపతులు

సీఎం పర్యటన ఇలా..

నృసింహుడి బ్రహ్మోత్సవాలకు సీఎం రేవంత్‌రెడ్డి కుటుంబసమేతంగా వచ్చారు. ఆయనతోపాటు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు కొండా సురేఖ, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి హైదరాబాద్ నుంచి హెలీకాప్టర్‌లో సోమవారం ఉదయం 10గంటలకు గుట్టకు చేరుకున్నారు. సీఎంకు ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, కలెక్టర్ హనుమంత్ కే. జెండగే, భువనగిరి జోన్ డీసీపీ రాజేశ్‌చంద్ర స్వాగతం పలికారు. కొండ కింద ఉత్తర దిశగా ఏర్పాటుచేసిన హెలీప్యాడ్ నుంచి ప్రెసిడెన్సియల్ సూట్‌కు కాన్వాయ్‌లో చేరుకున్నారు. కొండపైకి 10.33గంటలకు ప్రత్యేక కాన్వాయ్ ద్వారా వచ్చారు. 10.42గంటలకు ఉత్తర ద్వారం ద్వారా ప్రధానాలయంలోకి ప్రవేశించారు. ఆయనకు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి గర్భాలయంలో సీఎంతో పాటు ఆయన భార్య గీతారెడ్డి, మంత్రులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ప్రధానాలయంలో అర్చకులు, వేదపండితులు సీఎంకు ఆశీర్వచనాలు అందజేయగా, ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం మాడవీధుల్లోని అద్దాల మండపంలో సీఎంకు స్వామివారి చిత్రపటం జ్ఞాపికను అందజేశారు. 11.45గంటలకు యాదగిరిగుట్ట నుంచి సీఎం హెలీకాప్టర్‌లో బయలుదేరి వెళ్లారు.

బ్రహ్మోత్సవాల్లో నేడు

నేటి ఉదయం 11 గంటలకు ధ్వజారోహణం, వేదపారాయణాలు, సాయంత్రం 6.30 గంటలకు భేరీపూజ, దేవతాహ్వానం



లక్ష్మీనృసింహుల కల్యాణ పట్టువస్త్రాలతో సీఎం రేవంత్‌రెడ్డి దంపతులు, మంత్రులు

విశ్వక్సేనుడికి తొలిపూజ



దేవతల సర్వసేనానాయకుడు విశ్వక్సేనుడికి తొలిపూజతో స్వామివారి బ్రహ్మోత్సవాలకు శాస్త్రోక్తంగా శ్రీకారం చుట్టారు. ప్రధానాలయంలోని గర్భాలయం ఎదుట పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలతో దివ్య మనోహరంగా అలంకరించిన ఉత్సవమూర్తులను ప్రత్యేక పీఠంపై అధిష్ఠింపజేశారు. ఉత్సవాలు నిర్విఘ్నంగా సాగడానికి నిర్దేశించిన మంత్రోచ్ఛరణలతో తొలిపూజా పర్వాలను నిర్వహించారు.

బ్రహ్మోత్సవ సంకల్ప పూజలు

బ్రహ్మోత్సవాల్లో ఆగమశాస్త్ర ప్రకారం జగద్రక్షకుడు లక్ష్మీనృసింహుడికి అర్చకులు రక్షాసూత్రధారణ చేసి మహోత్సవ పర్వాలు నిర్విఘ్నంగా చేపట్టేందుకు ప్రధానార్చకులతో పాటు అర్చకబృందం కంకణాలు ధరించారు. అనంతరం నిర్వాహకులను దీక్షాబద్ధులను చేస్తూ అర్చకులు అనువంశిక ధర్మకర్త బి.నర్సింహమూర్తి, కార్యనిర్వహణాధికారి రామకృష్ణారావుతో పాటు ముఖ్యమైన అధికారులకు, రుత్వికులకు కంకణధారణ చేశారు. అదేవిధంగా బ్రహ్మోత్సవ ప్రారంభ ప్రాధాన్యంతో చతుర్వేద మంత్రపారాయణాలు, ఉపనిషత్తులు, పంచ సూక్తములు, సుదర్శన శతక, రామాయణ భాగవతములు, క్షేత్ర మహత్యాన్ని, మూల మంత్ర పఠనాలు చేశారు.



ఆలయ సంప్రోక్షణ నిర్వహిస్తున్న వేద పండితులు

స్వస్తిపుణ్యాహవాచనం

దేవదేవుడు లక్ష్మీనరసింహుల తిరుకల్యాణ ఆరంభానికి యాదగిరిగుట్ట కొండపై పరిసరాలను శాస్త్రోక్తంగా శుద్ధి చేయడానికి స్వస్తిపుణ్యాహవాచన పూజలు నిర్వహించారు. దివ్యమనోహరంగా అలంకృతులైన లక్ష్మీనరసింహుల ఎదుట పంచామృత కళశాలకు, దర్భ(గరక)లతో వేదమంత్రోచ్ఛరణల నడుమ పూజలు నిర్వహించారు. శాంతి మంత్రపఠనాల అనంతరం ఈ పుణ్యాజలాలతో స్వామి వారికి నిజాభిషేకం నిర్వహించి ప్రధానాలయం, బాలాలయ మండపం, కొండపై నలు దిక్కుల పవిత్ర జలాన్ని సంప్రోక్షిస్తూ స్వస్తిపుణ్యాహవాచనం నిర్వహించారు.

పట్టు వస్త్రాలు సమర్పించిన సీఎం

లక్ష్మీనృసింహుడి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ప్రభుత్వం తరఫున స్వామివారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సీఎం ఎ.రేవంత్‌రెడ్డి, ఆయన సతీమణి గీతారెడ్డి సమర్పించారు. బ్రహ్మోత్సవాల్లో సీఎంతో పాటు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు కొండా సురేఖ, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, ఎమ్మెల్యేలు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, మందుల సామెల్, వేముల వీరేశం, బత్తుల లక్ష్మారెడ్డి, జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, రాచకొండ పోలీస్ కమిషనర్ తరుణ్‌జోషి, కలెక్టర్ హనుమంత్ కే. జెండగే, దేవాదాయ శాఖ అదనపు కమిషనర్ కె.జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

చాంద్ ముబారక్

- నేటి నుంచి రంజాన్ మాసం
- ప్రత్యేక ప్రార్థనలకు సిద్ధమైన మసీదులు



నల్లగొండ కల్చరల్, మార్చి 11: ముస్లింలు పవిత్రంగా భావించే రంజాన్ మాసం ప్రారంభమైంది. సోమవారం సాయంత్రం ఆకాశంలో నెలవంక కన్పించడంతో మంగళవారం ఉదయం నుంచే కఠిన ఉపవాస దీక్షలు ప్రారంభమయ్యాయి. నెల రోజుల పాటు ముస్లింలు ఉపవాస దీక్ష పాటించనున్నారు. రంజాన్ మాసం ప్రారంభమవడంతో ప్రత్యేక ప్రార్థనలకు మసీదులు ముస్తాబయ్యాయి. నెల రోజుల పాటు ఖురాన్ పఠనాలు, నమాజ్, సహెర్, ఇఫ్తార్, తరావీ ప్రార్థనలతో మసీదుల్లో సందడి నెలకొననుంది. అదేవిధంగా రంజాన్ మాస ప్రత్యేక వంటకాలైన హరీస్, హలీమ్ దుకాణాలు పట్టణంలో ఏర్పాటు చేశారు.



ఉమ్మడి జిల్లా నేతలతో సమావేశమైన కేసీఆర్

టికెట్ వరించేదెవరికో?

లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ త్వరలో వెలువడుతుందన్న సమాచారం మేరకు అన్ని పార్టీలు అభ్యర్థుల ఎంపికకు ముమ్మర కసరత్తు చేస్తున్నాయి. ఉమ్మడి జిల్లాలో రెండు పార్లమెంట్ నియోజకవర్గాలు ఉండగా, ఇప్పటికే కాంగ్రెస్, బీజేపీ ఒక్కో సీటుకు అభ్యర్థులను ప్రకటించాయి. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్‌పై ఒత్తిడి పెరిగింది. దీంతో బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థుల కసరత్తు వేగవంతమైంది. సోమవారం హైద్రాబాద్‌లో మాజీ ముఖ్యమంత్రి, పార్టీ అధినేత కేసీఆర్ నివాసంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా ముఖ్యనేతలతో సమావేశమయ్యారు.

- (ఆంధ్రజ్యోతిప్రతినిధి,నల్లగొండ)

- రెండు, మూడురోజుల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల ఎంపిక
- ఉమ్మడి జిల్లా ముఖ్యనేతలతో మాజీ సీఎం కేసీఆర్ భేటీ
- క్యాడర్‌ను సమాయాత్తం చేయాలని సూచన
- శానంపూడి చేరికతో బీజేపీలో ముసలం
- ఎంపీ టికెట్ ఇవ్వవద్దని డిమాండ్

పార్లమెంటు ఎన్నికలకు పార్టీ శ్రేణులను సిద్ధం చేయాలని, రెండు, మూడురోజుల్లో అభ్యర్థుల ఎంపిక ఉంటుందని మాజీ సీఎం కేసీఆర్ పార్టీ ఉమ్మడి జిల్లా నేతలకు సంకేతాలిచ్చారు. మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీ‌ష్‌రెడ్డి, రాజ్యసభ సభ్యుడు బి.లింగయ్యయాదవ్, ఎమ్మెల్సీ కోటిరెడ్డి, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డితో పాటు, మాజీ ఎమ్మెల్యేలు పాల్గొన్న ఈ సమావేశంలో తాజా పరిణామాలు, జిల్లాలో చోటు చేసుకున్న మార్పులు, చేర్పులపై కేసీఆర్ ఆరా తీసినట్టు తెలిసింది. హుజూర్‌నగర్ మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి బీజేపీలో చేరిన నేపథ్యంలో క్యాడర్ నైరాశ్యానికి గురికాకుండా నియోజకవర్గంలో చర్యలు తీసుకోవాలని కేసీఆర్ సూచించినట్టు సమాచారం. జిల్లాలోని రెండు లోక్‌సభ సీట్లకు సామాజిక సమీకరణాలు, ప్రత్యర్థి పార్టీల అభ్యర్థులకు దీటైనపోటీ ఇచ్చే నేతలను ఎంపికచేయాలని ముఖ్యనేతలు ఈ సందర్భంగా సూచిస్తున్నట్టు తెలిసింది.

శానంపూడి చేరికను వ్యతిరేకిస్తున్న బీజేపీ నేతలు

బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డిని బీజేపీలో చేర్చుకోవడంపై పార్టీలో అసంతృప్తి చెలరేగుతోంది. ఉమ్మడి జిల్లా నేతలను, కార్యకర్తలను కనీసం సంప్రదించకుండా నేరుగా ఎలా చేర్చుకుంటారని ముఖ్యనేతలు, క్యాడర్ బీజేపీ అధిష్ఠానాన్ని ప్రశ్నిస్తోంది. సోమవారం బీజేపీ నాయకులు పెద్ద సంఖ్యలో హైదరాబాద్ వెళ్లి సైదిరెడ్డిపై వారి అభ్యంతరాలను నివేదించారు. ఆయన్ను పార్టీలో చేర్చుకున్నప్పటికీ, ఎంపీ టికెట్ మాత్రం ఇవ్వవద్దని కోరారు. ఈ మేరకు పార్టీ ఆర్గనైజింగ్ జనరల్ సెక్రటరీ చంద్రశేఖర్‌కు వినతిపత్రం కూడా అందజేశారు. బీజేపీకి చెందిన ఉమ్మడి జిల్లా మాజీ కీలక ప్రజాప్రతినిధి సైదిరెడ్డి చేరికపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారని, పార్టీ నిర్ణయాలు ఇలా ఏకపక్షంగా ఉంటే తమదారి తాము చూసుకోవాల్సి ఉంటుందని అల్టిమేటం జారీ చేసినట్టు చెబుతున్నారు. బండి సంజయ్‌కుమార్ పార్టీ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో బీజేపీ కార్యకర్తలను సైదిరెడ్డి ఇబ్బందిపెట్టారని, గుర్రంబోడు తండా భూముల విషయంలో బీజేపీ కార్యకర్తలపై కేసులు పెట్టించారని, బండి సంజయ్ పర్యటన సందర్భంగా దాడుల్లో ఆయన పాత్ర ఉందని బీజేపీ నాయకులు ఆరోపిస్తున్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు బీజేపీ కార్యకర్తల్ని తీవ్రస్థాయిలో ఇబ్బంది పెట్టిన మాజీ ఎమ్మెల్యేను పార్టీలో ఎలా చేర్చుకుంటారని ప్రశ్నిస్తున్నారు. ఓ వైపు నల్లగొండ పార్లమెంటు స్థానంలో గట్టి పోటీ ఇవ్వాలనే లక్ష్యంతో పాటు, బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేను బీజేపీ చేర్చుకోగా, సదరు మాజీ ఎమ్మెల్యేపై పాత క్యాడర్, నేతలు అసంతృప్తి వ్యక్తం చేస్తుండడం తలనొప్పిగా మారింది. ఈ వివాదాన్ని అధిష్ఠానం ఎలా పరిష్కరిస్తుందో చూశాకే తదుపరి నిర్ణయం ఉంటుందని సైదిరెడ్డి చేరికను వ్యతిరేకిస్తున్న నేతలు చెబుతున్నారు.

కొనసాగుతున్న ఉత్కంఠ

ఉమ్మడి జిల్లాలోని రెండు సీట్లలో బీఆర్ఎస్ అభ్యర్థిత్వాలు ఎవరికి దక్కుతాయనే అంశంపై పార్టీలో చర్చ కొనసాగుతోంది. పోటీ నుంచి విరమించుకున్నట్టు ప్రకటించిన శాసనమండలి చైర్మన్ సుఖేందర్‌రెడ్డి తనయుడు గుత్తా అమిత్‌రెడ్డి సోమవారం కేసీఆర్‌తో జరిగిన భేటీకి కూడా హాజరుకాలేదు. నల్లగొండ స్థానంలో మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి సోదరుడు కంచర్ల కృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ తేరా చిన్నపరెడ్డి, తెలంగాణ ఉద్యమనేత చాడ కిషన్‌రెడ్డి, ట్రైకార్ మాజీ చైర్మన్ రాంచందర్‌నాయక్ పేర్లను అధిష్ఠానం పరిశీలిస్తున్నట్టు తెలిసింది. భువనగిరి లోక్‌సభ స్థానం నుంచి ఉద్యమనేత జిట్టా బాలకృష్ణారెడ్డి, క్యామ మల్లేశ్‌యాదవ్, మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్ పేర్లను అధిష్ఠానం పరిశీలిస్తోంది.

భయం వద్దు.. నాది భరోసా

- కార్యకర్తలకు అండగా ఉంటా
- హుజూర్‌నగర్ నేతలతో మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి



కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి

హుజూర్‌నగర్, నేరేడుచర్ల, మార్చి 11: భయం వద్దు.. నాది భరోసా.. బీఆర్ఎస్ పార్టీదే భవిష్యత్.. కార్యకర్తలు అధైర్యపడవద్దు.. నేను అండగా ఉంటా.. ఏ అవసరం ఉన్నా నా వద్దకు రండి అంటూ మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. హుజూర్‌నగర్ మాజీ ఎమ్మెల్యే సైదిరెడ్డి బీఆర్ఎస్‌ను వీడిన నేపథ్యంలో కార్యకర్తల్లో మనోధైర్యం నింపేందుకు సోమవారం హైదరాబాద్‌లోని బీఆర్ఎస్ భవన్‌లో నియోజకవర్గ నేతలు, కార్యకర్తలతో జగదీష్‌రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్వార్థం కోసం ఎంతోమంది పార్టీలు మారుతుంటారన్నారు. సైదిరెడ్డి పారీ మారినా ఎలాంటి నష్టం లేదన్నారు. శానంపూడి లాంటి వారు వస్తుంటారు పోతుంటారు, పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. తాను గతంలో హుజూర్‌నగర్‌కు ప్రాధాన్యం ఇచ్చానని, ఇప్పుడు కూడా అదే విధంగా కార్యకర్తలకు అండగా ఉంటానన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత మొదలైందని, ప్రజలు మళ్లీ బీఆర్ఎస్ వైపు చూస్తున్నారని అన్నారు. హుజూర్‌నగర్‌కే తాను ఎక్కువ సమయం కేటాయిస్తానన్నారు. ఉద్యమ పార్టీగా బీఆర్ఎస్‌కు ఎంతో ఆదరణ ఉంద ని, రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా కేసీఆర్‌కు అనుకూలంగా ఉంటుందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అధిక స్థానాలను కైవసం చేసుకుంటుందన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎంపీ బి.లింగయ్యయాదవ్ మాట్లాడుతూ, తల్లి లాంటి పార్టీని మోసం చేసిన వారికి రాజకీయ భవిష్యత్ ఉండదన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గ ప్రజలు చైతన్యవంతులన్నారు. ఒక్క కార్యకర్త కూడా చెక్కుచెదరకుండా ఉండడం అభినందనీయమన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఏడు మండలాలకు చెందిన ముఖ్య నాయకులు కొప్పుల సైదిరెడ్డి, ముక్కలపల్లి రాంబాబు, గుజ్జుల అంజిరెడ్డి, అమర్‌గౌడ్, తండు సాయిరాంగౌడ్, పచ్చిపాల ఉపేందర్‌యాదవ్, కడియం వెంకటరెడ్డి, సుంకర క్రాంతి, నబీ, రాజారావు, సైదులు, నగేష్, పార్వతి, కొండానాయక్, సురేష్, దొండపాటి అప్పిరెడ్డి, అలీపాషా, ధనమూర్తి, రామయ్య, జడ్పీటీసీ జగన్‌నాయక్, గుండా బ్రహ్మారెడ్డి, కృష్ణనాయక్, జోగు అరవిందరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సాగర్ కుడికాల్వకు నీటి విడుదల నిలిపివేత

నాగార్జునసాగర్, మార్చి 11: నాగార్జునసాగర్ ప్రాజెక్టు పరిధిలో కుడికాల్వకు నీటి విడుదలను ప్రాజెక్టు అధికారులు నిలుపుదల చేశారు. ఏపీ రాష్ట్రంలోని పల్నాడు, గుంటూరు, ప్రకాశం, జిల్లాల్లో తాగునీటి అవసరాల కోసం ఈ నెల 1వ తేదీన కేఆర్ఎంబీ సభ్యుల పర్యవేక్షణలో కుడికాల్వకు నీటి విడుదలను ప్రారంభించారు. కుడికాల్వకు కేటాయించిన మూడు టీఎంసీల నీటి వాటా పూర్తికావడంతో నీటి విడుదలను నిలిపివేసినట్లు అధికారులు తెలిపారు. సాగర్ ప్రాజెక్టు నీటిమట్టం సోమవారానికి 514.20 అడుగులు (138.9118 టీఎంసీలు)గా నమోదైంది. ఎగువనుంచి ఎటువంటి వరద రావటం లేదు. ఎస్ఎల్‌బీసీకి 900 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

రిజర్వేషన్ల అమలుకు బీసీలు గళమెత్తాలి

భారత జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత



రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న కల్వకుంట్ల కవిత

నల్లగొండ టౌన్, మార్చి 11 : ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన హామీలను అమలు చేసేలా బీసీ మేధావులు గళమెత్తాలని భారత జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పిలుపునిచ్చారు. నల్లగొండ జిల్లా కేంద్రంలో సోమవారం బీసీ హక్కుల సాధన కోసం భారత్ జాగృతి, యునైటెడ్ పూలే ఫ్రంట్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆమె మాట్లాడారు. రాష్ట్రంలో కులగణన చేపట్టి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలన్నారు. ఆ తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తే కొత్తగా దాదాపు 24వేల మంది బీసీలు ప్రజా ప్రతినిధులు అవుతారని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో చెప్పిందని గుర్తు చేశారు. ఆ మేరకు హామీని అమలుపర్చాలన్నారు. 2024-25 బడ్జెట్లో బీసీల సంక్షేమం కోసం రూ. 20వేల కోట్లు కేటాయించాలని, అసెంబ్లీలో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహ ఏర్పాటుకు ఏప్రిల్ 11లోగా ప్రభుత్వం సానుకూల ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఏప్రిల్ 12న వివిధ రాష్ట్రాల ప్రతినిధులతో కలుపుకొని ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. సమావేశంలో బీసీ కమిషన్ మాజీ చైర్మన్ జూలూరి గౌరీశంకర్ అధ్యక్షతన నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశంలో యునైటెడ్ పూలే ఫ్రంట్ చైర్మన్ గట్టు రాంచందర్‌రావు, కన్వీనర్ శివశంకర్, కోకన్వీనర్లు రాజారాం, బొల్ల శివకుమార్, మాజీ ఎమ్మెల్యే నోముల భగత్, రాష్ట్ర గొర్రెలు, మేకల అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ దూదిమెట్ల బాలరాజుయాదవ్, గీతకార్పొరేషన్ మాజీ అధ్యక్షుడు పల్లె రవికుమార్ పాల్గొన్నారు.

పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు



ఉద్యోగాలు సాధించిన వారిని అభినందిస్తున్న అదనపు కలెక్టర్

సూర్యాపేటటౌన్, మార్చి 11: పట్టుదల ఉంటే ఏదైనా సాధ్యమని అదనపు కలెక్టర్ బీఎస్.లత అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో ఇటీవల ఉద్యోగాలు సాధించిన రీడర్స్‌ను సన్మానించి మాట్లాడారు. ఉద్యోగాలు సాధించిన వారు నిబద్ధతతో, నిజాయితీగా విధులు నిర్వహించి ఉన్నతస్థాయికి ఎదగాలన్నారు. కలలను సాకారం చేసుకొని ప్రతీ ఒక్కరికి ఆదర్శంగా నిలవడమే నిరుద్యోగ యువత లక్ష్యంగా మార్చుకోవాలన్నారు. ఉద్యోగాలు రానివారు నిరాశ చెందకుండా ఉద్యోగ సాధన లక్ష్యంగా ముందుకుపోవాలన్నారు. అనంతరం గ్రంథాలయంలో చదివి ఉద్యోగాలు సాధించిన 15మంది రీడర్స్‌ను సన్మానించారు. కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది వడ్డె శ్యాంసుందర్‌రెడ్డి, ఎంవీ.రంగారావు, కె.విజయ్‌భాస్కర్, శ్రీను పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలి

కలెక్టర్ వెంకట్రావ్



ప్రజల నుంచి దరఖాస్తులు తీసుకుంటున్న కలెక్టర్

సూర్యాపేట(కలెక్టరేట్), మార్చి 11: జిల్లాలో భూ సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమంలో ప్రజలు అందజేసిన దరఖాస్తులు తీసుకొని మాట్లాడారు. వేసవి దృష్ట్యా నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. హరితహారం మొక్కలు ఎండిపోకుండా సంరక్షించాలన్నారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా గ్రామాల్లో చేపట్టిన సీసీ రోడ్లు, మురుగుకాల్వల పనులను ఈ నెలాఖరు వరకు పూర్తి చేయాలని ఆదేశించారు. 'ప్రజావాణి' దరఖాస్తులకు ప్రాధాన్యం ఇచ్చి వెంటనే వాటిని పరిష్కరించాలన్నారు. అధికారులు బాధ్యతగా మెలగాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లత, జడ్పీ సీఈవో అప్పారావు, డీఆర్డీవో మధుసూదనరాజు, డీఎఫ్‌వో సతీష్‌కుమార్, డీపీవో సురేష్‌కుమార్, డీఈవో అశోక్, డీఏవో శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే చర్యలు

ఎస్పీ రాహుల్‌హెగ్డే



ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న ఎస్పీ రాహుల్‌హెగ్డే

సూర్యాపేటక్రైం, మార్చి 11: శాంతిభద్రతలకు భంగం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ రాహుల్‌హెగ్డే అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమంలో ప్రజల నుంచి ఫిర్యాదులు తీసుకొని మాట్లాడారు. జిల్లాలో ఎవరైనా చట్టవ్యతిరేకంగా వ్యవహరిస్తే సహించేదిలేదన్నారు. మహిళలు, బాలికలపై వేధింపులకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. భార్యాభర్తల మధ్య మనస్పర్థలు ఏర్పడితే సహనంతో పరిష్కరించుకోవాలని సూచించారు. భూతగాదాలను రాజీమార్గంలో పరిష్కరించుకోవాలని, ఘర్షణలు పడవద్దన్నారు. విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. పోలీసులు ఫిర్యాదుదారులతో మర్యాదగా మెలిగి వారికి న్యాయం చేయాలన్నారు.

BHIMAA SHIVA THANDAVAM **నేడే చూడండి**



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.15,6.00,9.15

లక్ష్మీకళ - మూసాపేట్ 11.30,2.45,6.25,9.30	ASIAN తారకరామ - కాచిగూడ 11.15,2.15
అర్జున్ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30	కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
భ్రమరాంబ 70 - కూకట్‌పల్లి 11.30,2.45,6.30,9.45	అలంకార్(ప్రతాప్) - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00
సాయిరంగ ఎ/సి - మియాపూర్ 11.00,2.15,6.00,9.15	ASIAN ముకుంద్ - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
వైజయంతి ఎ/సి - నాచారం 11.00,2.00,6.00,9.00	SV సినీప్లెక్స్ ఎ/సి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 9.35,1.00,1.30,4.20,7.15,10.20	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 10.30,1.40,4.50,8.00,11.10
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.20,1.25,4.40,7.40,7.25,10.25	మంత్రామాల్ - అత్తాపూర్ 10.30,1.40,4.50,8.00,11.10
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 9.15,12.00,2.45,8.15,11.00	సుధా - శాలిబండ 10.30,1.40,4.50,8.00,11.10
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 10.30,1.30,4.30,7.40,10.40	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 10.30,1.40,4.50,8.00,11.10
ఎం.పి మాల్ - కాచిగూడ 10.15,1.40,7.40,10.40	సినీ ప్లానెట్ - కొంపల్లి 10.40,1.40,4.30,7.40,10.30
జిఎస్ఎమ్ - మదీనగూడ 10.30,1.25,4.30,7.40,10.40	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.40,1.45,4.45,7.40,10.30
నెక్లెస్ సత్వ - కవాడిగూడ 10.30,1.40,4.40,7.40,10.50	ఏషియన్ రాధిక - కాప్రా 10.40,1.30,4.30,7.40,10.30
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.30,1.40,4.40,7.40,10.50	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.40,1.40,4.45,7.30,10.30
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.30,1.30,4.40,7.45,10.50	ఎంబిఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.50,1.45,4.45,7.40,10.30
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.10,1.15,1.45,4.20,7.25,10.30,11.00	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.15,9.15
ఆర్.కె. - బంజారాహిల్స్ 11.00,2.00,8.05,11.00	షా షహెన్‌షా - చింతల్ 11.15,6.15,9.15
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.30,1.25,4.30,7.35,10.40	జె.పి.సినిమాస్ - చందానగర్ 10.50,1.45,4.45,7.40,10.30
గలేరియా - పంజాగుట్ట 10.15,1.05,4.10,7.15,10.20	ఏషియన్ సినిమార్ట్ - ఆర్.సి.పురం 10.50,1.45,4.45,7.40,10.30
ఐకాన్ - హైటెక్‌సిటీ 10.30,1.35,4.40,7.45,10.50	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 10.15,1.20,4.30,7.40,10.50
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 10.30,1.25,4.30,7.35,10.40	మిరాజ్ సినిమాస్ - బాలానగర్ 10.15,1.20,4.30,7.40,10.50
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 10.30,1.25,4.30,7.35,10.40	మిరాజ్ సినిమాస్ - చందానగర్ 10.15,1.20,4.30,7.40,10.50
ప్రెస్టన్ మాల్ - గచ్చిబౌలి 10.30,1.35,4.40,7.45,10.50	లక్ష్మీనరసింహ - మియాపూర్ 10.40,1.50,8.00,11.00
ఆట్రియమ్ - గచ్చిబౌలి 10.30,1.35,4.40,7.45,10.50	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.40,1.50,8.00,11.00
ఎస్2 సోమ - మల్లాపూర్ 10.30,1.35,4.40,7.45,10.50	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.20,1.15,4.40,7.45,10.45
మూవీటైమ్ - అమీర్‌పేట 11.00,4.30,7.00,10.00	టివోలి - సికింద్రాబాద్ 11.00,4.40,10.40
ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి 9.30,12.00,5.30,8.00,10.55	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 11.00,1.40,7.30
స్కై మాల్ - సనత్‌నగర్ 10.15,1.00,7.00	మూవీమ్యాక్స్ - మౌలాలి 9.30,12.30,3.30,6.30,9.30
మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.30,1.40,4.50,8.00,11.10	

ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.30
వెంకటరమణ పద్మావతి - కాచిగూడ 6.30,9.30
రామకృష్ణ 70ఎంఎం ఎ/సి - అబిడ్స్ 11.30,2.30,6.00,9.15
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30
శ్రీ సాయిరాం 70 - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
జ్యోతి 70 ఎ/సి - ఆర్‌సిపురం 11.00,2.00,6.00,9.00
మహాలక్ష్మి 70 - కొత్తపేట 11.15,2.30,6.15,9.45
లక్ష్మీ కళ్యాణ్ 6.15,9.30
శ్రీ ప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
స్వప్న 70ఎంఎం - కాటేదాన్ 11.15,6.15,9.00
శ్రీరమణ 70ఎంఎం - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00
శ్రీకృష్ణ 70ఎంఎం - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00

GLOBAL CINEMAS LLP

ఈనెల 15న బ్రహ్మాండమైన విడుదల



మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట | తాళ్ళూరి 70 - ఇసిఐఎల్

ఈనెల 15న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్లెక్స్ ఎ/సి - మూసాపేట్

NAVODAYA PICTURES 9505093322, 9848028739

కోదాడలో రూ.33.68లక్షల ఔషధాలు స్వాధీనం

రూ.1.31లక్షల గడువు తీరిన మందుల గుర్తింపు


నాలుగు గోదాంలను సీజ్ చేసిన డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు



కోదాడలోని గోదాముల్లో నిల్వ చేసిన ఔషధాలను తనిఖీ చేస్తున్న అధికారులు

కోదాడ, మార్చి 11: సూర్యాపేట జిల్లా కోదాడలో అనుమతి లేకుండా నిల్వ ఉంచిన రూ.33.68లక్షల ఔషధాలను ఔషధ నియంత్రణ శాఖ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి సూర్యాపేట డ్రగ్ ఇన్‌స్పెక్టర్ సురేందర్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. కోదాడలోని గోదాముల్లో అనుమతి లేకుండా భారీగా ఔషధాలను నిల్వ చేసినట్లు వచ్చిన సమాచారం మేరకు ఖమ్మం, నల్లగొండ, వరంగల్, సూర్యాపేట జిల్లాలకు చెందిన అధికారులు ఏకకాలంలో తనిఖీలు నిర్వహించారు. అనుమతి తీసుకోకుండా కోదాడ పట్టణంలోని సురేష్ ఆర్థోపెడిక్ ఆసుపత్రి మూడో ఫ్లోర్‌లో నిల్వఉంచిన రూ.12.30లక్షల విలువైన ఔషధాలు,భవానీ మెడికల్ దుకాణంలో రూ.12.25లక్షలు, చెన్నకేశవ గోదాంలో రూ.3.04లక్షలు, మహిత మెడికల్ గోదాంలో రూ.6.09లక్షలు మొత్తంగా నాలుగు గోదాముల్లో రూ.33.68 లక్షల విలువైన ఔషధాలను గుర్తించారు. వాటిలో రూ.1.31లక్షల విలువైనవి గడువు తీరినవిగా నిర్ధారించారు. స్వాధీనం చేసుకున్న ఔషధాలతోపాటు గోదాములను సీజ్ చేశారు. తనిఖీల్లో వరంగల్ డీటీ ఆర్యవర్ధనచారి, నల్లగొండ జిల్లా డ్రగ్ ఇన్‌స్పెక్టర్ కేదాస్, డీఐ సోమేశ్వర్, ఖమ్మం ఏడీ ప్రసాద్, సూర్యాపేట డీఐ సురేందర్, భువనగిరి డీఐ అశ్విన్, ఖమ్మం డీఐ అనిల్, హన్మకొండ డీఐ కిరణ్, జనగామ డీఐ బాలకృష్ణతో పాటు ఆరుగురు సిబ్బంది పాల్గొన్నారు.

ఈనెల 15న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70 ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

రాజధాని 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ | అర్జున్ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి

SVC ఈశ్వర్ 70 - అత్తాపూర్	సంపూర్ణ 70ఎంఎం - వనస్థలిపురం	వైజయంతి 70 ఎంఎం - నాచారం
ఇంద్ర నాగేంద్ర కాంప్లెక్స్ - కర్మన్‌ఘాట్	అంజలి 70ఎంఎం - సికింద్రాబాద్	అలంకార్ 70 - లంగర్‌హౌస్
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్	SVC సంగీత 70 - ఆర్.సి.పురం	సాయిరంగ 70 - మియాపూర్
లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్	SVC శివశక్తి 70 ఎంఎం - కాప్రా	శ్రీ సాయిపూజా 70 ఎ/సి - సూరారం
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట	శ్రీరమణ 70ఎంఎం - అంబర్‌పేట	శ్రీకృష్ణ 70 ఎంఎం - అలియాబాద్
తాళ్ళూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్	శ్రీ సాయిరాం 70 - మల్కాజ్‌గిరి	శ్రీదేవి 70 - చిలకలగూడ
గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ	శ్రీ కృష్ణ 70 ఎ/సి - ఉప్పల్	వర్తకి 70 ఎ/సి - అల్వాల్
	రంగ 70 ఎంఎం - జీడిమెట్ల	స్వప్న 70 ఎ/సి - కాటేదాన్
		గణేష్ 70 ఎంఎం - శంషాబాద్

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	PVR ప్రెస్టన్‌మాల్ - గచ్చిబౌలి	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	PVR ఆట్రియమ్ - గచ్చిబౌలి	మంత్రామాల్ - అత్తాపూర్	ఎంబిఆర్ సినీస్క్వేర్ - నారపల్లి	స్కైమాల్ - సనత్‌నగర్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	PVR ఎస్2 సోమ - మల్లాపూర్	సుధా - శాలిబండ	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	టివోలి - సికింద్రాబాద్
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	మిరాజ్ సినిమాస్ - బాలానగర్	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
PVR ఆర్.కె. - బంజారాహిల్స్	INOX ఎం.పి మాల్ - కాచిగూడ	ఏసియన్ సత్యం - అమీర్‌పేట్	మిరాజ్ సినిమాస్ - చందానగర్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్				షా షహెన్‌షా - చింతల్

BHUVANESHWARI PICTURES

ఈనెల 15న బ్రహ్మాండమైన విడుదల



సప్తగిరి 70 ఎంఎం - ఎ/సి, ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్

మహాలక్ష్మి - కొత్తపేట | లక్ష్మీకళ - మూసాపేట్


SRI VIJAYA FILMS

ఈనెల 15న బ్రహ్మాండమైన విడుదల




SRI LAKSHMI PICTURES 9885291789

ఈనెల 15న బ్రహ్మాండమైన విడుదల



ఈనెల 15న బ్రహ్మాండమైన విడుదల




DISTRIBUTION BY PVR INOX PICTURES

ఏపీలో చంద్రబాబుపై మరో కేసు

» అసైన్డ్ భూముల కేసులో ఏ-40గా చేర్చిన సీఐడీ

విజయవాడ, మార్చి 11 (ఆంధ్రజ్యోతి): టీడీపీ అధినేత చంద్రబాబుపై రాష్ట్ర ప్రభుత్వం మరో కేసు నమోదు చేసింది. ఇప్పటి వరకు స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ఫైబర్‌గ్రిడ్ కేసుల్లో నిందితుడిగా చేర్చిన సీఐడీ.. తాజాగా అసైన్డ్ భూముల కేసు ఎఫ్ఐఆర్‌లోనే గాక చార్జిషీటులోనూ నిందితుడి(ఏ-40)గా పేర్కొంది. రాజధాని అమరావతిలో వెలగపూడి, ఉద్దండరాయునిపాలెం, మందడం, రాయపూడి గ్రామాల్లో ఉన్న అసైన్డ్ భూములను బినామీ పేర్లతో కొనుగోలు చేశారని వరప్రసాదరావు అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదుపై మాజీ మంత్రి పి.నారాయణ, ఆయన కుటుంబ సభ్యులపై సీఐడీ గతంలో కేసులు (క్రైం నంబర్ 14/2020, 15/2020) నమోదు చేసింది. ఈ ఎఫ్ఐఆర్‌లలో ఎక్కడా చంద్రబాబు పేరు లేదు. ఇప్పుడు 14/2020 కేసులో ఆయనతో పాటు 22 మందిని నిందితులుగా పేర్కొంటూ విజయవాడ ఏసీబీ కోర్టులో సోమవారం చార్జిషీటు, మెమో దాఖలు చేసింది. వీరిలో నారాయణ బంధువు పి.సుబ్రహ్మణ్యాన్ని ఏ-41గా చేర్చింది. వీరందరిపై ఐపీసీ 120బీ, 420, 506 రెడ్‌విత్ 120బీ సెక్షన్లు, అసైన్డ్ భూముల బదిలీ నిషేధం చట్టంలోని సెక్షన్ 7, ఎస్సీ, ఎస్టీ చట్టంలోని 3(1)(జీ), (2)(వీఏ) సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. 2 కేసులకు సంబంధించి ఒకటే చార్జిషీటును కోర్టుకు సమర్పించారు. కాగా, యువగళం ముగింపు సభలో లోకేశ్ చేసిన రెడ్‌బుక్ వ్యాఖ్యలపై సీఐడీ వేసిన పిటిషన్‌పై విచారణ 21వ తేదీకి వాయిదా వేసింది. ఈ వ్యవహారంలో కౌంటర్ దాఖలుకు ఆయన తరఫు న్యాయవాది లక్ష్మీనారాయణ సమయం కోరారు. ఈ కేసుకు సంబంధించిన పిటిషన్లు సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. దీంతో న్యాయాధికారి హిమబిందు విచారణను 21వ తేదీకి వాయిదా వేశారు.

నేటి నుంచే రంజాన్



రంజాన్‌కు ముస్తాబైన మక్కా మసీద్

(మొదటి పేజీ తరువాయి)

ముస్లింలు భావిస్తారు. అలాగే ఎంతో శుభప్రదమైన ఈ నెలలో నరకలోక ద్వారాలు మూసుకుని, స్వర్గలోకపు ద్వారాలు తెరుచుకుంటాయని వారు నమ్ముతారు. దేవునిపై విశ్వాసాన్ని, భయభక్తులను, భక్తిశ్రద్ధలను తెలుపుకునేందుకు ముస్లింలు రోజా (ఉపవాస దీక్షలు) పాటిస్తారు. నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు పాటిస్తూ ఐదుపూటలా నమాజు, ఇషా తరువాత తరావీహ్ (ప్రత్యేక ప్రార్థనలే)తో పాటు అర్ధరాత్రి పూట తహజ్జుద్ నమాజ్ పేరుతో ఏకాంత ఆరాధనలో లీనమవుతుంటారు. చివరి పది రోజులలో ఎతేకాఫ్ పాటిస్తారు. అలాగే ధనవంతుడైన ప్రతి ముస్లిం దానధర్మాలకు అధిక ప్రాధాన్యమిస్తారు. తమ ఆస్తిలో రెండున్నర శాతం తీసి పేదలకు పంచిపెడతారు. నెల రోజుల అనంతరం నెలవంక దర్శనంతో ఉపవాస దీక్షలను ముగించి రంజాన్ పండుగ (ఈదుల్ ఫితర్)ను జరుపుకుంటారు. మరోవైపు రంజాన్ నెలవంక దర్శనంతో సోమవారం రాత్రి హైదరాబాద్‌లోని పాతబస్తీలో మటన్, చికెన్ షాపులు, కూరగాయల మార్కెట్‌లు, కిరాణా షాపులు కొనుగోలుదారులతో కిటకిటలాడాయి.

ముస్లింలకు సీఎం రంజాన్ శుభాకాంక్షలు

నెలవంక దర్శనంతో పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమైన సందర్భంగా ముస్లింలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ మాసం ఆదర్శవంతమైన జీవనానికి ప్రేరణనిస్తుందని అన్నారు. ముస్లిం సోదరులు రంజాన్ మాస వేడుకలను సుఖసంతోషాలతో జరుపుకోవాలని, ప్రార్థనలతో అల్లా దీవెనలు పొందాలని ఆయన ఆకాంక్షించారు. ముస్లిం మైనారిటీల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని చెప్పారు. ముస్లింల సంక్షేమానికి అవసరమైన నిధులు కేటాయించి, వారి అభ్యున్నతికి తోడ్పడే కార్యక్రమాలు అమలు చేస్తామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

ఆనాడు కేసీఆర్ పేషీలో

ఒక్క దళితుడున్నారా?

చిన్న సంఘటనపై బీఆర్ఎస్ విష ప్రచారం.. ప్రభుత్వ విప్‌లు అడ్లూరి లక్ష్మణ్, బీర్ల అయిలయ్య

హైదరాబాద్/న్యూఢిల్లీ/జగిత్యాల, మార్చి 11 (ఆంధ్రజ్యోతి): కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు ఆయన పేషీలో ఒక్క దళితుడైనా ఉన్నారా అంటూ ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రశ్నించారు. యాదగిరిగుట్టలో జరిగిన చిన్న సంఘటనను చూపి ఏదో అయినట్లు బీఆర్ఎస్ సోషల్ మీడియా తప్పుడు చేస్తోందని మండిపడ్డారు. సోమవారం గాంధీభవన్‌లో మీడియాతో ఆయన మాట్లాడారు.. తెలంగాణ తొలి సీఎంగా దళితుడిని చేస్తానన్న కేసీఆర్.. చేశాడా అని ప్రశ్నించారు. మాజీ డిప్యూటీ సీఎం రాజయ్య, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను ఆయన ఎలా అవమానించిందీ ప్రజలే చూశారన్నారు. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు దళిత మంత్రులు ఎన్నిసార్లు కలవగలిగారని ప్రశ్నించారు. యాదగిరిగుట్టలో పూర్వమున్న వసతులనూ సీఎం రేవంత్ కల్పిస్తున్నారని.. గుట్టలో నిద్రచేసే వెసులుబాటు, కొబ్బరికాయలు కొట్టేందుకు ఏర్పాట్లు చేశారని విప్ అయిలయ్య అన్నారు. కాంగ్రెస్‌కు క్రెడిట్ దక్కుతుందని చెప్పి.. డిప్యూటీ సీఎం భట్టికి అవమానం జరిగిందంటూ బీఆర్ఎస్ విష ప్రచారం చేస్తుందని దుయ్యబట్టారు. భట్టి కూర్చున్న కుర్చీ చిన్నగా ఉన్నందు వల్ల అలా కనిపిస్తోందని వివరణ ఇచ్చారు. మేనేజ్‌మెంట్ కోటాలో వచ్చిన కేటీఆర్‌కు.. సీఎం రేవంత్‌రెడ్డిని విమర్శించే స్థాయి లేదని కాంగ్రెస్ ఎంపీ అనిల్‌కుమార్ అన్నారు. సీఎంను గురించి ఆయన పిచ్చిమాటలు మాట్లాడితే ఎర్రగడ్డ మెంటల్ ఆస్పత్రిలో చేర్చడం ఖాయమని వ్యాఖ్యానించారు. రేవంత్ గురించి అనవసర వ్యాఖ్యలు చేస్తే హైదరాబాద్‌లో తిరగనివ్వబోమని హెచ్చరించారు. తెలంగాణ ప్రజల్లో సీఎం రేవంత్‌కు ఉన్న ఆదరణ చూసి కేటీఆర్ ఓర్చుకోలేకపోతున్నారని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. 'బిడ్డా కేటీఆర్..! మా సీఎం రేవంత్‌పైన మాట్లాడే స్థాయి నీకుందా? నీ భాష మార్చుకోక పోతే బట్టలు ఊడదీసి ఉరికిస్తం.. నువ్వు మొగోనివైతే లోక్‌సభ ఎన్నికల్లో సిరిసిల్లలో మెజారిటీ తెచ్చి చూపించు!'అని సవాల్ విసిరారు. రేవంత్ పట్ల కేటీఆర్ మాట్లాడిన తీరు జుగుప్సాకరంగా ఉందంటూ టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి అన్నారు. కేసీఆర్ ఎక్కడ రాజకీయాలు మొదలుపెట్టి ఎక్కడ మంత్రి, డిప్యూటీస్పీకర్ అయ్యారో కేటీఆర్ చెప్పాలన్నారు. కేటీఆర్ ఇలాగే మాట్లాడితే తెలంగాణ ప్రజలు.. బీఆర్ఎస్‌కు ఉన్న ప్రతిపక్ష హోదా లేకుండా చేసి బయటకు పంపుతారన్నారు.



జగిత్యాల మునిసిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతికి కాంగ్రెస్ కండువా కప్పుతున్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

రెండ్రోజుల్లో గొల్లకురమల కార్పొరేషన్

గొల్ల, కురమల కార్పొరేషన్‌ను మరో రెండ్రోజుల్లో ప్రభుత్వం ఏర్పాటు చేయనున్నట్లు విప్ బీర్ల అయిలయ్య తెలిపారు. గాంధీ భవన్‌లో ఆయన మాట్లాడుతూ.. కార్పొరేషన్ ఏర్పాటుతో గొల్ల, కురుమలకు లబ్ధి చేకూర్చుతుందన్నారు. గొల్ల కురమలకు బీఆర్ఎస్ పదేళ్ల పాటు అన్యాయం చేసిందని మండిపడ్డారు. గొల్ల కురుమలకు 4 అసెంబ్లీ సీట్లు కేటాయించి.. అధికారంలోకి రాగానే కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీని సీఎం రేవంత్ నిలబెట్టుకుంటున్నారని వెల్లడించారు.

మోదీకి చిత్తశుద్ధి లేదు:వీహెచ్

ఓబీసీ ప్రధాని అని చెప్పుకొనే నరేంద్ర మోదీ తెలంగాణకు వచ్చి బీసీలకు ఏం చెప్తారని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు ప్రశ్నించారు. కులగణన చేస్తామని ప్రకటించడానికి వస్తున్నారా? అని నిలదీశారు. ఓట్ల కోసం అయోధ్య రామమందిరం, కాశీ గురించి మాట్లాడడమే తప్ప బీసీల అభివృద్ధి పట్ల ఆయనకు చిత్తశుద్ధి లేదని విమర్శించారు. ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో మీడియాతో వీహెచ్ మాట్లాడుతూ.. కులగణన కోసం మోదీని ఓబీసీ ఎంపీల బృందం ఆధ్వర్యంలో నాలుగు సార్లు కలిసినప్పటికీ హామీ ఇవ్వలేదన్నారు. కాగా, జగిత్యాలలో ఇటీవల జరిగిన మునిసిపల్ చైర్‌పర్సన్ ఎన్నికల్లో బీఆర్ఎస్ రెబల్‌గా పోటీ చేసి విజయం సాధించిన అడువాల జ్యోతి లక్ష్మణ్ కాంగ్రెస్‌లో చేరారు. సోమవారం జగిత్యాలలో జరిగిన కార్యక్రమంలో ఆమెకు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కండువా కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు.

22 ఎకరాల నిషేధిత జాబితా భూమి..

ఎంపీ సంతోష్‌కు పట్టా

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. "సంతోష్ అనే బీఆర్ఎస్ ఎంపీ, వారి కుటుంబానికి చెందినవారి పేరుమీద కూడా భూములున్నాయి. అప్పటివరకు 22(ఎ) కింద నిషేధిత జాబితాలో ఉన్న భూమి వారి పేరిట పట్టా అయింది. ఆ గ్రామంలో అందరి భూములూ నిషేధిత జాబితాలో ఉంటాయి. కానీ, ఆయనకు మాత్రం ఆ 22 ఎకరాలు పట్టా అయిపోయింది" అని కోదండరెడ్డి అన్నారు. ఎంపీ సంతోష్ భార్య, ఓ ఎమ్మెల్సీ, ఇద్దరు ఆ పార్టీ నేతలు కలిసి ఒకే గ్రామంలో నిషేధిత జాబితాలో ఉన్న 22 ఎకరాలను తమ పేరిట రిజిస్ట్రేషన్ చేసుకున్నారని తెలిపారు. ఈ నలుగురికి చెందిన ఒక కంపెనీ పేరుతో ఈ భూముల్ని రిజిస్ట్రేషన్ చేసుకున్నారని వెల్లడించారు. నిషేధిత జాబితాలో ఉన్న భూములను ఎలా పట్టాలుగా మార్చుకున్నారనేందుకు ఇది ఒక్క ఉదాహరణ మాత్రమేనన్నారు. ఇలాంటి రిజిస్ట్రేషన్లపై తాము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పీసీసీ అధ్యక్షుడిగా రేవంత్‌రెడ్డి ఫిర్యాదులు ఇచ్చినా పట్టించుకోలేదన్నారు. మరోవైపు వివాదరహితంగా ఉన్న 23 లక్షల ఎకరాలను వివాదాస్పద భూముల కేటగిరీ(బీ)లో చేర్చారని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ జరగనన్ని భూ కుంభకోణాలు ఇక్కడ గత ప్రభుత్వ హయాంలో జరిగాయని ధ్వజమెత్తారు. ఎవరినీ సంప్రదించకుండా గతంలో దివాళా తీసిన విదేశీ ఐఎల్ అండ్ ఎఫ్ఎస్ కంపెనీకి ధరణి నిర్వహణ బాధ్యతలు అప్పగించారని కోదండరెడ్డి తెలిపారు. ఆ తర్వాత ఇదే కంపెనీ టెరాసీస్, క్వాంటెల్లాగా పేర్లు మార్చుకుందని వివరించారు. ఈ మూడు కంపెనీలు రాష్ట్రానికి చెందిన రామలింగరాజు కుటుంబీకుడు శ్రీగారి శ్రీధర్‌రాజు పేరిట ఉన్నాయని తెలిపారు. రామలింగరాజు కుటుంబానికి కేటీఆర్‌తో అవినాభావ సంబంధం ఉందన్నారు. ధరణి పేరుతో కేసీఆర్ ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థను అస్తవ్యస్తం చేసిందని, ఆ శాఖ మంత్రిగా కూడా ఉన్న గత సీఎం కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్ దీనికి ప్రధాన కారణమని కోదండరెడ్డి ఆరోపించారు. కేటీఆర్ తన కార్యాలయంలో ధరణికి సంబంధించి ప్రత్యేకంగా ఒక వ్యవస్థనే పెట్టుకున్నారని తెలిపారు.

17 వరకు స్పెషల్ డ్రైవ్..

ధరణి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రారంభించిన స్పెషల్ డ్రైవ్‌ను మరో వారం రోజులపాటు పొడిగించారు. దరఖాస్తులు భారీగా వస్తున్నందున దీనిని ఈ నెల 17 వరకు పొడిగిస్తున్నట్లు పేర్కొంటూ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటివరకు 2.45 లక్షల ధరణి దరఖాస్తులు పరిష్కారం దిశగా ఉన్నాయని తెలిపింది.

ప్రణీత్‌రావు ఎక్కడ?

» సిరిసిల్లలో పంజాగుట్ట పోలీసుల గాలింపు
» అదుపులోకి తీసుకున్నట్లుగానూ ప్రచారం?
» పథకం ప్రకారమే ట్యాపింగ్.. డేటా మాయం
» హార్డ్ డిస్కుల ధ్వంసం కేసులో కీలక ఆధారాలు
» గత ప్రభుత్వ పెద్దల అండతో ఎస్ఐబీలో హవా
» ప్రతిఫలంగానే అడ్డదారిలో ఆయనకు పదోన్నతి?
» ప్రణీత్‌కు సహకరించిన అధికారుల్లో గుబులు

హైదరాబాద్ సిటీ, సిరిసిల్ల క్రైం, మార్చి 11(ఆంధ్రజ్యోతి): ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో సస్పెండైన డీఎస్పీ ప్రణీత్‌కుమార్ అలియాస్ ప్రణీత్‌రావు ఎక్కడ ఉన్నారనేది తెలియడం లేదు. ఫోన్‌లు స్విచ్ఛాఫ్ ఉండడంతో పాటు, అజ్ఞాతంలోకి వెళ్లినట్లు అనుమానిస్తూ ఆయనను పట్టుకునేందుకు హైదరాబాద్ పంజాగుట్ట పోలీసులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. సోమవారం వీరు సిరిసిల్ల వచ్చి స్థానిక శ్రీనగర్ కాలనీలో ప్రణీత్ అద్దెకు ఉంటున్న ఇంటి వద్ద రాత్రి వరకు పహారా కాసినట్లు తెలిసింది. ఓ దశలో అదుపులోకి తీసుకున్నారని, రహస్య ప్రాంతంలో విచారిస్తున్నట్లు ప్రచారం జరిగింది. ఏ సమయంలోనైనా హైదరాబాద్ తరలించే అవకాశం ఉందని ఊహాగానాలు వచ్చాయి. అయితే, ప్రణీత్ విషయం తమకు తెలియదని, పంజాగుట్ట పోలీసులకే సమాచారం ఉంటుందని సిరిసిల్ల ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. పంజాగుట్ట పోలీసులు సైతం ప్రణీత్ ఇంకా దొరకలేదని చెప్పారు. హైదరాబాద్‌లోని స్పెషల్ ఇంటిలిజెన్స్ బ్రాంచ్ (ఎస్ఐబీ) డీఎస్పీగా పనిచేస్తున్న ప్రణీత్ ఫిబ్రవరి 20న బదిలీపై సిరిసిల్ల డీసీఆర్బీలో చేరారు. రిపోర్టు చేసిన వెంటనే హైదరాబాద్ వెళ్లిపోయినట్లు తెలిసింది. ట్యాపింగ్ ఆరోపణలతో ఈ నెల 5న సస్పెండయ్యారు. కాగా, ఎస్ఐబీ కార్యాలయంలో.. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వచ్చిన మరుసటి రోజు ప్రతిపక్ష నాయకుల ఫోన్ల ట్యాపింగ్‌కు సంబంధించిన హార్డ్ డిస్కులను ప్రణీత్ ధ్వంసం చేశారని ఆదివారం అదనపు ఎస్పీ రమేష్ పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పలు సెక్షన్ల కింద కేసు నమోదైంది. ప్రణీత్‌తో పాటు, మరికొందరిపై పంజాగుట్ట స్టేషన్‌లో ఐపీసీ 409, 427, 201, 120(బి), సెక్షన్(3) ఆఫ్ పీడీపీపీ యాక్ట్, 65, 66, 70 ఆఫ్ ఐటీ యాక్ట్ కింద కేసులు నమోదయ్యాయి.

పథకం ప్రకారం ఎస్ఐబీకి.. 'అద్భుత పనితీరు'తో డీఎస్పీ

గత ప్రభుత్వంలోని పెద్దలతో దగ్గరి బంధుత్వం ఉండడం, వారి అండతో ప్రణీత్ పథకం ప్రకారం ఎస్ఐబీకి వెళ్లి చక్రంతిప్పినట్లు పోలీసులు కీలక సమాచారం సేకరించారు. 2007 ఎస్ఐ బ్యాచ్‌కు చెందిన ఆయన 2018లో ఇన్‌స్పెక్టర్‌గా పదోన్నతి పొందారు. అనంతరం ఎస్ఐబీకి మార్చగా ఆ విభాగం ఉన్నతాధికారుల తోడ్పాటుతో రెండు గదుల్లో ఇంటర్నెట్ కనెక్షన్‌తో 17 కంప్యూటర్లను అనధికారికంగా ఏర్పాటు చేసుకున్నారు. వ్యక్తుల సమాచారాన్ని రహస్యంగా, అనధికారికంగా, చట్ట విరుద్ధంగా సేకరించడమే కాక స్వయంగా పర్యవేక్షించినట్లు కచ్చితమైన ఆధారాలు లభించినట్లు తెలిసింది. ఎన్నికల ఫలితాలు విడుదలైన మరుసటి రోజే ఎస్ఐబీ కార్యాలయంలో సీసీ కెమెరాలు బంద్ చేయించి, టెక్నీషియన్ సాయంతో కంప్యూటర్లలోని డేటా, కీలక వివరాలు కాపీ చేసుకుని, హార్డ్ డిస్కులను ధ్వంసం చేసి కాల్చివేశారు. తనపై అనుమానం రాకుండా కొత్త హార్డ్ డిస్కులను ఏర్పాటు చేసినట్లు విచారణలో తేలింది. కాగా, చెప్పినట్లు చేసినందుకు 'అద్భుతమైన పనితీరు' కింద నిరుడు మార్చిలో ప్రణీత్‌కు డీఎస్పీగా పదోన్నతి ఇచ్చారు. దీనిపై ఆయన బ్యాచ్‌మేట్స్, ఉన్నతాధికారులు సైతం ఆశ్చర్యపోయినట్లు తెలిసింది. మరోవైపు ట్యాపింగ్‌లో కొందరు అధికారులకూ పాత్ర ఉన్నట్లు ఆధారాలు లభ్యమయ్యాయి. ప్రణీత్ తర్వాత వీరినీ విచారించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ప్రాథమిక సమాచారం మేరకు ఈ కుట్రలో ఎవరి పాత్ర ఎంత..? అనేది దానిపై దర్యాప్తు చేస్తున్నారు. కేసు సంచలనంగా మారుతుండడంతో ప్రణీత్‌కు సహకరించిన ఉన్నతాధికారుల్లో గుబులు మొదలైంది.

ఏపీలో బీజేపీకి 6 ఎంపీ, 10 అసెంబ్లీ సీట్లు

» 144 అసెంబ్లీ, 17 లోక్‌సభ స్థానాల్లో టీడీపీ పోటీ
» 8 గంటలపాటు మూడు పార్టీల నేతల భేటీ

అమరావతి, మార్చి 11 (ఆంధ్రజ్యోతి): పొత్తుల్లో ఎవరికి ఎన్ని సీట్లు అనే అంశంపై టీడీపీ, జనసేన, బీజేపీ తుది నిర్ణయానికి వచ్చాయి. సోమవారం టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు, జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్, బీజేపీ ప్రతినిధులుగా కేంద్ర మంత్రి గజేంద్రసింగ్ షెకావత్, ఎంపీ వైజయంత్ పాండే సుమారు 8 గంటలు చర్చలు జరిపారు. ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలో ఈ భేటీ జరిగింది. అనంతరం.. ఏ పార్టీ ఎన్ని సీట్లలో పోటీ చేయనున్నదీ వివరిస్తూ సంయుక్త ప్రకటన విడుదల చేశారు. దీని ప్రకారం.. తెలుగుదేశం పార్టీ 17 పార్లమెంటు, 144 అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేస్తుంది. జనసేన రెండు లోక్‌సభ, 21 అసెంబ్లీ స్థానాల్లో బరిలో దిగనుంది. ఇక.. బీజేపీ ఆరు పార్లమెంటు, పది అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేయనుంది. పొత్తుల్లో భాగంగా బీజేపీ, జనసేనకు కలిపి 8 పార్లమెంటు, 30 అసెంబ్లీ స్థానాలను ఇవ్వాలని తొలుత భావించారు. ఇప్పుడు... అసెంబ్లీ స్థానాల సంఖ్య 31కి పెరిగింది. తొలుత జనసేనకు 24 అసెంబ్లీ, మూడు పార్లమెంటు సీట్లు ఇచ్చారు. బీజేపీతో పొత్తు అనంతరం జనసేన ఒక ఎంపీ స్థానాన్ని, 3 అసెంబ్లీ స్థానాలను త్యాగం చేయాల్సి వచ్చింది. టీడీపీ కూడా ఒక అసెంబ్లీ స్థానాన్ని తగ్గించుకోవాల్సి వచ్చింది.

వివేకా హత్య కేసులో శివశంకర్‌రెడ్డికి బెయిల్

» సీబీఐ కోర్టు అనుమతి లేకుండా ఆంధ్రలో అడుగుపెట్టొద్దు
» రెండు పూచీకత్తులు సమర్పించాలి: తెలంగాణ హైకోర్టు

హైదరాబాద్, మార్చి 11 (ఆంధ్రజ్యోతి): సీఎం జగన్మోహన్‌రెడ్డి చిన్నాన్న, మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో కీలక నిందితుడు (ఏ-5) దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డికి తెలంగాణ హైకోర్టు సోమవారం షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. ఈ కేసులో అధిక శాతం సాక్షులు ఉన్న ఆంధ్ర రాష్ట్రంలోకి సీబీఐ కోర్టు అనుమతి లేకుండా ప్రవేశించరాదని స్పష్టం చేసింది. రూ.2 లక్షల వ్యక్తిగత బాండ్, రెండు పూచీకత్తులు సమర్పించాలని.. ప్రతి సోమవారం హైదరాబాద్ సెంట్రల్ క్రైం స్టేషన్ (సీసీఎస్)లో రిపోర్ట్ చేయాలని ఆదేశించింది. పిటిషనర్ సీబీఐ కోర్టులో పాస్‌పోర్ట్ సరెండర్ చేయాలని.. దర్యాప్తునకు సహకరించాలని పేర్కొంది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ కె.లక్ష్మణ్ సోమవారం ఆదేశాలిచ్చారు. శివశంకర్‌రెడ్డి దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌ను గతేడాది సెప్టెంబర్లో హైదరాబాద్ సీబీఐ కోర్టు కొట్టివేసింది. ఈ హత్య కేసులో 2021 నవంబర్ నుంచి జైల్లో ఉంటున్నానని.. సీబీఐ కోర్టు ఇచ్చిన ఆదేశాలను కొట్టేసి బెయిల్ మంజూరు చేయాలని ఆయన తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ కె.లక్ష్మణ్ ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ మేరకు ఆయనకు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేస్తున్నట్లు పేర్కొంది. ఆయన సాక్షులను ప్రభావితం చేస్తే సీబీఐ లేదా సునీతారెడ్డి ఆయన బెయిల్ రద్దుచేయాలని కోరవచ్చంటూ విచారణను ముగించింది.

సీఎం సార్... మా మొర ఆలకించండి!

» ఆర్ అండ్ బీలో సర్వీస్ రూల్స్ ఖరారు చేయండి
» సీఎం రేవంత్‌కు, మంత్రి కోమటిరెడ్డికి ఉద్యోగుల విజ్ఞప్తి

హైదరాబాద్, మార్చి 11 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర రోడ్లు, భవనాలశాఖలో ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న సర్వీస్ రూల్స్ అంశాన్ని పరిష్కరించాలని ఆ శాఖ ఉద్యోగులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కోరారు. గత ప్రభుత్వం ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, దాంతో తమకు పదోన్నతులు వచ్చినా అవి తాత్కాలికమే కావడంతో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ స్థాయి హోదాలోనే పదవీ విరమణ చేయాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వమైనా ఆర్ అండ్ బీ లో పెండింగ్‌లో ఉన్న సర్వీస్ రూల్స్‌ను పరిష్కరిస్తే దాదాపు 300 నుంచి 400 మంది ఉద్యోగులకు పదోన్నతులు కలుగుతాయన్నారు. వాస్తవానికి ఆర్ అండ్ బీ పదోన్నతుల అంశం ఆంధ్రప్రదేశ్ నుంచి రావాల్సిన సీనియారిటీ జాబితాపై ఆధారపడి ఉన్నప్పటికీ సర్వీస్ రూల్స్ తేలితే కిందిస్థాయి పదోన్నతులు ఒక కొలిక్కి వస్తాయని ఉద్యోగులు చెబుతున్నారు. గత ప్రభుత్వ హయాంలో ఇరిగేషన్, పంచాయతీ రాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖల్లో సర్వీస్ రూల్స్ పూర్తయ్యాయని, తమ శాఖలోనూ అందుకు సంబంధించిన ప్రక్రియ మొత్తం పూర్తయినా గత ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో పెండింగ్‌లో ఉండిపోయిందని పలువురు ఉద్యోగులు 'ఆంధ్రజ్యోతి'తో అన్నారు. కాగా సర్వీస్‌రూల్స్‌ను ఖరారు చేస్తే ఆర్ అండ్ బీలో జరిగిన పునర్వ్యవస్థీకరణతో ఏర్పడిన కొత్త కార్యాలయాలకు సిబ్బంది పూర్తిస్థాయిలో వచ్చే అవకాశం ఉంటుందన్నారు.

తవ్విన కొద్దీ బయటపడుతున్న

అక్రమ పౌరసత్వాలు!

» తాజాగా 125 పెరిగిన సంఖ్య.. 24 మంది అరెస్టు

హైదరాబాద్, మార్చి 11 (ఆంధ్రజ్యోతి): విదేశీయులకు అడ్డదారుల్లో పౌరసత్వం ఇచ్చిన కేసులో సీఐడీ దర్యాప్తును ముమ్మరం చేసింది. భారత్‌లోకి అక్రమంగా ప్రవేశించి.. నకిలీ గుర్తింపు, విద్య, ఇతర ధ్రువీకరణ పత్రాలు పొంది.. వాటి ఆధారంగా పాస్‌పోర్టులు పొందిన వారి సంఖ్య తొలుత 95గా గుర్తించిన విషయం తెలిసిందే. ఈ కేసుకు అనుబంధంగా మరికొన్ని చోట్ల ఎఫ్ఐఆర్‌లు నమోదవుతుండడం.. ఈ ముఠాలకు పశ్చిమబెంగాల్‌లోని ఫేక్ సర్టిఫికెట్ల గ్యాంగ్‌తో లింకులను సీఐడీ నిర్ధారించింది. కొత్తగా మరో 30 మంది ఇలా అక్రమంగా పాస్‌పోర్టులు తీసుకున్నట్లు గుర్తించారు. దీంతో.. నకిలీ పత్రాలతో పౌరసత్వాన్ని పొందిన విదేశీయుల సంఖ్య 125కు చేరింది. చెన్నైకి చెందిన పాస్‌పోర్టు ఏజెంట్ మురళీధరన్ రాధ ఈ కేసులో కీలకంగా వ్యవహరించినట్లు తేల్చారు. మరింత లోతుగా దర్యాప్తు చేస్తే.. ఈ సంఖ్య మరింత పెరుగుతుందని అభిప్రాయపడుతున్నారు. కాగా.. ఈ కేసులో సీఐడీ ఇప్పటి వరకు 24 మందిని అరెస్టు చేసింది. విదేశాలకు వెళ్లినట్లు గుర్తించిన వ్యక్తుల వివరాలను ఇప్పటికే ఇమిగ్రేషన్, పాస్‌పోర్టు అధికారులు అందజేశామని, వారిని భారత్‌కు రప్పించే ఏర్పాట్లు జరుగుతున్నాయని సీఐడీ అధికారులు వెల్లడించారు. ఇప్పటి వరకు అరెస్టయిన వారిలో హైదరాబాద్‌కు చెందిన ఫేక్‌సర్టిఫికెట్ల తయారీదారుడు అబ్దుల్ సత్తార్, డి.అశోక్‌రావు, మరియప్పన్, మునీందర్, చాంద్‌ఖాన్, హబీబుల్లా జైలులో ఉండగా.. మిగతా వారు బెయిల్‌పై బయటకు వచ్చారు.

జేబీబీ పార్టీలో చేరిన కోడికత్తి శ్రీను

» అమలాపురం నుంచి ఎన్నికల బరిలోకి...

విజయవాడ(ఆంధ్రజ్యోతి), ముమ్మిడివరం, మార్చి 11: జనిపల్లి శ్రీనివాసరావు(కోడికత్తి శ్రీను) రాజకీయ రంగప్రవేశం చేశారు. సోమవారం ఆయన జై భీమ్‌రావ్ భారత్ పార్టీలో చేరారు. విజయవాడలోని ఆ పార్టీ కార్యాలయంలో అధ్యక్షుడు శ్రావణ్‌కుమార్ ఆయనను పార్టీలోకి ఆహ్వానించారు. కాగా, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం మండలం ఠాణేలంక పెదపేటలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. సమాజంలో సామాన్యులకు న్యాయం జరిగే వరకు తాను పోరాటం సాగిస్తానని ప్రకటించారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలుచేస్తున్నా అవి సక్రమంగా అర్హులకు చేరడం లేదన్నారు. అమలాపురం అసెంబ్లీ స్థానం నుంచి ఎన్నికల్లో పోటీ చేస్తానని ప్రకటించారు.

మా కుటుంబం త్వరలోనే టీడీపీలోకి: మాగుంట

ఒంగోలు(కలెక్టరేట్), మార్చి 11: రాష్ట్రంలో టీడీపీ, జనసేన, బీజేపీ కలయికతో అద్భుతాలు జరుగడం ఖాయమని ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి అన్నారు. ప్రకాశం జిల్లాలో కూటమి అభ్యర్థులు విజయకేతనం ఎగురవేసే విధంగా కృషిచేస్తానని తెలిపారు. సోమవారమిక్కడ ఉమ్మడి ప్రకాశం జిల్లా టీడీపీ మాజీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జులతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. తన కుమారుడు రాఘవరెడ్డితో కలిసి తాను పార్టీ అధినేత చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరుతున్నట్లు ప్రకటించారు.

SUPER HIT నేడే చూడండి



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ 11.00,2.00
లక్ష్మీకళ సినిప్లెక్స్ - మూసాపేట్ 11.15am
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 4.15pm
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 4.15pm
ఏషియన్ సినీ ... 11.00am
... 4.40pm
... 10.45am
... 1.15pm



సంధ్య 70ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00am
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
... 10.15am
... 10.35am
... 10.55am
... 10.25am
... 10.40am
... 4.30pm
లక్ష్మీకళ సినిప్లెక్స్ - మూసాపేట్ 11.30am
... 1.40pm
... 11.00.2.00.6.00.9.00
... 11.00.2.00.6.00.9.00
SRI LAKSHMI GAYATRI FILMS 9391176659

SUPER HIT నేడే చూడండి



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00.2.15.6.00.9.15
మల్లికార్జున 70ఎంఎం - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
... 11.15,2.15,6.15,9.15
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.00,2.15,6.00,9.15
... 11.15,2.30
లక్ష్మీకళ సినిప్లెక్స్ - మూసాపేట్ 11.15,2.15,6.15,9.00
... 70ఎంఎం - సికింద్రాబాద్ 10.50,1.45,7.45
... - మల్కాజ్‌గిరి 10.40,1.30,10.40
... - చందానగర్ 10.00,7.15,10.30
... 11.00,2.00,6.00,9.00
... 1.45pm ... 2.15pm

మహాశివరాత్రి జాతర సందడి

మేళ్లచెర్వు, మార్చి 11: మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని శివాలయం జాతర సోమవారం నాలుగో రోజు చేరుకుంది. పరమశివుడికి ప్రీతికరమైన రోజు కావడంతో స్వామి దర్శనానికి వేకువజాము నుంచే భక్తులు బారులు తీరారు. స్వామి వారికి అభిషేకాలు, అమ్మవారికి కుంకుమార్చనలు నిర్వహించారు. భక్తుల రద్దీతో ఆలయం కిక్కిరిసింది.

సత్తా చాటిన తెలంగాణ గిత్తలు

జాతర సందర్భంగా ఏర్పాటుచేసిన ఎద్దుల పోటీల్లో సబ్ జూనియర్ విభాగంలో తెలంగాణ గిత్తలు సత్తా చాటాయి. బండ లాగుడు పోటీల్లో హుజూర్‌నగర్‌కు చెందిన సుంకు సురేందర్‌రెడ్డి గిత్తలు 3500దూరాన్ని లాగి మొదటి బహుమతిగా బుల్లెట్ వాహనాన్ని కైవసం చేసుకున్నాయి. హైదరాబాద్‌కు చెందిన రోషన్‌బాబు గిత్తలు 2802 అడుగుల దూరాన్ని లాగి ద్వితీయ బహుమతి రూ.లక్షను గెలుచుకున్నాయి. ఆదివారం రాత్రి జరిగిన ఆరు పళ్ల విభాగంలో గుంటూరు జిల్లాకు చెందిన గుండ్లపల్లి లక్ష్మీదీక్షిత చౌదరికి చెందిన రెండు జతలు గిత్తలు ప్రథమ, ద్వితీయ బహుమతులు సాధించాయి. ప్రథమ బహుమతిగా హోండా షైన్ వాహనాన్ని, ద్వితీయ బహుమతిగా రూ.60వేలను యజమానులకు అందజేశారు. కాగా, జూనియర్ విభాగంలో పోటీలు కొనసాగుతున్నాయి.



నాగులపహాడ్‌లో క్రీడాకారులకు బహుమతులు అందజేస్తున్న ఎస్‌ఐ రవీందర్

కబడ్డీ మహిళల పోటీల్లో విజేతగా కృష్ణా జిల్లా జట్టు

మహాశివరాత్రి సందర్భంగా ఏర్పాటుచేసిన రెండు తెలుగు రాష్ట్రాల మహిళల, పురుషుల కబడ్డీ పోటీలు హోరాహోరీగా కొనసాగుతున్నాయి. మహిళా కబడ్డీ పోటీల్లో సోమవారం సూర్యాపేట, కృష్ణా జట్ల ఫైనల్ పోటీలు, రంగారెడ్డి, వైజాగ్ జట్ల మధ్య పోటీలు జరిగాయి. కృష్ణా జిల్లా జట్టు సభ్యులు మొదటి బహుమతి రూ.75వేలు, సూర్యాపేట జట్టు రెండో బహుమతి రూ.50వేలు, రంగారెడ్డి జట్టు తృతీయ బహుమతి రూ.35వేలు, వైజాగ్ జట్టు నాలుగో బహుమతి రూ.20వేలు గెలుచుకున్నారు.

ముగిసిన నాగులపహాడ్ త్రికుటేశ్వరాలయం జాతర

పెన్‌పహాడ్: మండలంలోని నాగులపహాడ్ త్రికుటేశ్వరాలయంలో ఐదు రోజులుగా సాగుతున్న జాతర సోమవారంతో ముగిసింది. చివరి రోజున ఎస్‌ఐ రవీందర్, అధిక సంఖ్యలో భక్తులు ఆలయంలో నిర్వహించి పూజల్లో పాల్గొన్నారు. జాతర సందర్భంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి కబడ్డీ, కోలాటం, వాలీబాల్ పోటీలు నిర్వహించారు. కబడ్డీలో దోసపహాడ్ ప్రథమ బహుమతి రూ.35,016, హుజూర్‌నగర్ ద్వితీయ రూ.25,016, చిలుకూరు తృతీయ రూ.20,016, నాగులపహాడ్ నాలుగో రూ.15,016, దాచారం ఐదో రూ.10,016, వేములపల్లి ఆరో రూ.8,016 స్థానం సాధించి నగదు బహుమతులను అందుకున్నారు. కోలాట పోటీల్లో పాచ్యనాయక్ తండా ప్రథమ బహుమతి రూ.35,016, చిలుకూరు ద్వితీయ రూ.25,016, సింగోనిగూడెంతండా తృతీయ రూ.20,016, నాగులపాటిఅన్నారం నాలుగో రూ.15,016 స్థానం సాధించి నగదు బహుమతులను అందుకున్నారు. వాలీబాల్ పోటీల్లో కోదాడ ప్రథమ రూ.10,016, తడకమళ్ల ద్వితీయ రూ.5,016, పిల్లలమర్రి తృతీయ రూ.4,016, నాగులపహాడ్ నాలుగో బహుమతి రూ.3,016లు సాధించారు. విజేతలకు పెన్‌పహాడ్ ఎస్‌ఐ రవీందర్ నగదు బహుమతులు, జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో దేవాలయ ఉత్సవ కమిటీ చైర్మన్ సంకరమద్ది సుధీర్‌రెడ్డి, వైస్ చైర్మన్ ఒగ్గు దేవయ్య, ప్రధాన కార్యదర్శి ఏపూరి నగేష్, కోశాధికారి రాంరెడ్డి, గౌరవ అధ్యక్షుడు సంకరమద్ది దామోదర్‌రెడ్డి, శ్రవణ్‌రెడ్డి, జగ్గారెడ్డి, నారాయణ కృష్ణారెడ్డి, లక్ష్మీశ్రీనివాస్, కొండ జానకిరాములుగౌడ్, రాయి రమేష్, జానయ్య, పుల్లారెడ్డి, నరేష్, హరీష్‌రెడ్డి, మీసాల నాగయ్య, సోమయ్య పాల్గొన్నారు..



మేళ్లచెర్వులో హోరాహోరీగా జరుగుతున్న కబడ్డీ పోటీలు

భక్తిశ్రద్ధలతో అగ్నిగుండాలు

సూర్యాపేట రూరల్: మహా శివరాత్రి వేడుకల్లో భాగంగా సూర్యాపేట మునిసిపల్ పరిధిలోని పిల్లలమర్రి శివాలయాల్లో సోమవారం తెల్లవారు జామున అగ్ని గుండాల కార్యక్రమాలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ముందుగా శివాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎర్రకేశ్వరాలయం ఎదుట ఏర్పాటు చేసిన అగ్నిగుండాల్లో భక్తులు నడిచి భక్తిని చాటారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ కోట్ల సైదులుగౌడ్, డైరెక్టర్లు, గ్రామస్థులు పాల్గొన్నారు.

పిల్లలమర్రి గ్రామంలో ఒకరిపై దాడి

సూర్యాపేట రూరల్, మార్చి 11: మహాశివరాత్రి సందర్భంగా మునిసిపల్ పరిధిలోని పిల్లలమర్రి గ్రామంలో ఏర్పాటు చేసిన ఫెక్సీని కొందరు చింపడంతో ఒకరిపై దాడి జరిగింది. రూరల్ ఎస్‌ఐ బాలు నాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. శివరాత్రి సందర్భంగా గ్రామానికి చెందిన కోట్ల సైదులు ఫెక్సీని ఏర్పాటు చేశాడు. ఈ ఫ్లెక్సీని గ్రామానికి చెందిన నజీర్, అక్బర్ చింపేశారు. ఈ విషయం తెలుసుకున్న సైదులు కుమారులు నవీన్, వంశీలు నజీర్‌పై ఆదివారం రాత్రి కర్రలతో దాడి చేశారు. ఈ దాడిలో గాయపడిన నజీర్‌ను చికిత్స కోసం కుటుంబ సభ్యులు ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పరస్పరం ఫిర్యాదుల మేరకు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

మునిసిపల్ వాటర్‌మన్ మృతి

తిరుమలగిరి, మార్చి 11: తిరుమలగిరి మునిసిపాలిటీలో వాటర్‌మన్‌గా పనిచేస్తున్న 6వ వార్డుకు చెందిన జంపాల యాదగిరి(60) అనారోగ్యంతో సోమవారం మృతి చెందాడు. యాదగిరికి భార్య, వివాహితులైన ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. ఆయన మృతదేహంపై తిరుమలగిరి నాయీబ్రాహ్మణ సంఘం నాయకులు, మునిసిపల్ సిబ్బంది పూలమాలలు వేసి నివాళులర్పించి సంతాపం తెలిపారు.

బాధ్యతగా విధులు నిర్వహించాలి

సూర్యాపేట అర్బన్, మార్చి 11: ఆర్టీసీ సిబ్బంది బాధ్యతగా విధులు నిర్వహించాలని ఆర్టీసీ ఆర్‌ఎం శ్రీదేవి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పీఆర్సీ పెంపుపై హర్షం వ్యక్తం చేస్తూ సోమవారం జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ డిపో గేటు ఎదుట కార్మికుల ఆధ్వర్యంలో నిర్వహించిన స్వీట్ల పంపిణీ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం 2017 పీఆర్సీని 21శాతం చెల్లించడం హర్షనీయమన్నారు. ప్రయాణికులను క్షేమంగా గమ్యస్థానం చేర్చడానికి, గౌరవించడానికి సిబ్బంది ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'మహాలక్ష్మి' పథకంతో ఆర్టీసీ లాభాల బాట పట్టిందన్నారు. కార్యక్రమంలో డీఎం సురేందర్, సీఐ నాగశ్రీ, కృష్ణయ్య, ఏకాంబరం, వెంకన్న, భాను, సైదులు పాల్గొన్నారు

సీతారామచంద్రస్వామి ఆలయ కమిటీలు

నూతన్‌కల్, మార్చి 11: ఎమ్మెల్యే మందుల సామేలు అనుమతితో మండలంలోని మిర్యాల గ్రామంలో ఉన్న సీతారామచంద్రస్వామి దేవాలయ పాలక మండలి నూతన కమిటీని సోమవారం ఎంపిక చేసినట్లు మాజీ సర్పంచ్ మెంచు చక్రయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకుడు దరిపెల్లి వీరన్న తెలిపారు. సోమవారం గ్రామంలో వారు మాట్లాడుతూ చైర్మన్‌గా గోరుగంటి రామచందర్‌రావు, వైస్ చైర్మన్‌గా మెంచు వెంకన్న, డైరెక్టర్లుగా ఏర్పుల కొమరమల్లు, కాసం ప్రసాద్, ఇరుగు దివ్య, కాట్ల రేణుక, కొమ్ము రవీందర్‌ను ఏకగ్రీవంగా ఎంపిక చేశామన్నారు. సమావేశంలో నాయకులు మన్నెం దశరథ, అనంతుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

నాగారం: మండలంలోని ఫణిగిరిలో ఉన్న సీతారామచంద్ర స్వామి దేవస్థాన ఆలయ కమిటీ చైర్మన్ గా గట్టు లక్ష్మీకాంత్, డైరెక్టర్లు సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఎమ్మెల్యే మందుల సామేలు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ. దేవాలయ అభివృద్ధికి పాలక మండలి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీనివాస్‌రెడ్డి, తోడుసు లింగయ్య, ఆకుల బుచ్చిబాబు, పానుగంటి శ్రీనివాస్‌రెడ్డి, రాంరెడ్డి, గుంటకండ్ల అశోక్‌రెడ్డి, పానుగంటి నర్సింహారెడ్డి, పాశం యాదవరెడ్డి, వీరమల్లు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యం



ఆరోగ్య ఉప కేంద్రానికి శంకుస్థాపన చేస్తున్న ఎంపీపీ శ్రీనివాసు

హుజూర్‌నగర్ రూరల్, మార్చి 11: గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని ఎంపీపీ గూడెపు శ్రీనివాసు, డీసీఎంఎస్ డైరెక్టర్ దొంగరి వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని బూరుగడ్డమాచవరంలో రూ.20లక్షలతో నిర్మిస్తున్న ఆరోగ్య ఉప కేంద్రానికి ఎంపీపీ, ఇతర ప్రజాప్రతినిధులు సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హుజూర్‌నగర్ ఏరియా ఆసుపత్రిలో రూ.2.50కోట్లతో సీటీ స్కాన్, రూ.5 కోట్లతో అదనపు భవనాలు, ఇతర మౌలిక సదుపాయాలు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కల్పిస్తున్నారన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో నిరంజన్, అరుణ్‌కుమార్, చక్కెర వీరారెడ్డి, సాముల శివారెడ్డి, ఎండీ నిజాముద్దీన్, దొంగరి సత్యనారాయణ, వైద్యాధికారి పుష్పలత, రామకృష్ణ, తుమ్మల శ్రీను, ఎస్‌ఐ ముత్తయ్య, ఎంపీడీవో లావణ్య, వీరనాగిరెడ్డి, కుందూరు శ్రీనివాస్‌రెడ్డి, రాగం లింగయ్య, భిక్షం, అజ్మతుల్లా, కమలాకర్, నర్సింహారావు, వీరబాబు, గూడెపు అనిల్‌కుమార్, నరేందర్ పాల్గొన్నారు.

విద్య, వైద్య రంగాలకు ప్రభుత్వం ప్రాధాన్యం

సూర్యాపేట అర్బన్, మార్చి 11: విద్య, వైద్య రంగాలకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు. అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుధాకర్ పీవీసీ పరిశ్రమ సహకారంతో సోమవారం సూర్యాపేట శాంతినగర్‌లోని మారుతి విద్యానికేతన్ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సుధాకర్ పీవీసీ పరిశ్రమల మేనేజింగ్ డైరెక్టర్ మీలా మహదేవ్, అక్షర ఫౌండేషన్ చైర్మన్ యాస రాంకుమార్‌రెడ్డి, బత్తుల దామోదర్‌రెడ్డి, రుద్రంగి కాళిదాసు, శ్రీలత, శర్మ, మూర్తి, మీలా సందీప్‌కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రంథాలయం చైర్మన్‌గా శేషగిరిరావు

చిలుకూరు, మార్చి 11: మండల కేంద్రంలోని బాపూజీ శాఖ గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్‌గా గరిణె శేషగిరిరావును నియమించారు. ఈ సందర్భంగా సోమవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్యే పద్మావతి సహకారంతో తాను చైర్మన్‌గా నియామకమైనట్లు తెలిపారు.

రజాకార్లను తరిమికొట్టిన జాజిరెడ్డిగూడెం గ్రామస్థులు



అమరవీరుల స్మారక స్థూపానికి శంకుస్థాపన చేస్తున్న మల్లు లక్ష్మి

అర్వపల్లి, మార్చి 11: రజాకార్లను తరిమికొట్టిన ఘనత జాజిరెడ్డిగూడెం గ్రామస్థులకు దక్కిందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి అన్నారు. సోమవారం జాజిరెడ్డిగూడెం గ్రామంలో అమరవీరుల స్మారక భవన నిర్మాణానికి ఆమె శంకుస్థాపన చేసి మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి, మండల కార్యదర్శి వజ్జె శ్రీనివాస్, చిన్నబోయిన వీరయ్య, సిగ వెంకన్న, కొమ్ము విజయ్‌కుమార్, సరోజన, సైదయ్య, కృష్ణయ్య, పిచ్చయ్య, శ్రీను, రవి, శేఖర్, రాములు పాల్గొన్నారు.

తిమ్మాపురంలో ఆత్మీయ సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న 30 కుటుంబాల సభ్యులు

అర్వపల్లి, మార్చి 11: మండలంలోని తిమ్మాపురం గ్రామానికి చెందిన 30 కుటుంబాల సభ్యులు సూర్యాపేటలో నివసిస్తూ వివిధ వృత్తులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. సోమవారం సామూహికంగా తిమ్మాపురం గ్రామ శివారులోని ఓ మామిడి తోటలో ఆత్మీయ సమ్మేళనం పాల్గొని, అనంతరం వన భోజనాల కార్యక్రమం ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆట-పాటలతో సంతోషంగా గడిపారు. కార్యక్రమంలో సూర్యాపేట జడ్పీటీసీ జీడి భిక్షం, తిమ్మాపురం మాజీ సర్పంచ్ జీడి వీరస్వామి, బొడ్డు సోమరాజు, చెరుకుపల్లి లక్ష్మణ్, జీడి వెంకన్న, భాస్కర్, నర్ర వేణు, బొడ్డు రమేష్, కందుల నాగరాజు, బూరుగుల సోమయ్య పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

సూర్యాపేట(కలెక్టరేట్), మార్చి 11: విద్యారంగ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్‌వర్మ డిమాండ్ చేశారు. సోమవారం సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగాఇ ఆయన మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్, మెస్, కాస్మోటిక్ ఛార్జీలు విడుదల చేయాలన్నారు.అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టరేట్ ఏవో సుదర్శన్‌రెడ్డికి అందచేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు అక్కినపల్లి వినయ్, ప్రవీణ్, భాస్కర్, తేజ, సిద్ధు, సింధు, విజయలక్ష్మి, ఆదిల్, తన్వేష్ పాల్గొన్నారు.

ఫణిగిరిని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతాం



ఫణిగిరిలోమ్యూజియంలో కళాఖండాల ప్రదర్శనను ప్రారంభిస్తున్న పురావస్తు శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజారామయ్యర్, ఎమ్మెల్యే సామేల్

నాగారం, మార్చి 11: అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా ఫణిగిరి బౌద్ధ క్షేత్రం అభివృద్ధికి కృషి చేస్తానని పర్యాటక, సాంస్కృతిక, క్రీడలు, పురావస్తు శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజారామయ్యర్ అన్నారు. సోమవారం "మండలంలోని బౌద్ధక్షేత్రం ఫణిగిరిగుట్టపై ప్రారంభించిన తవ్వకాలు, మ్యూజియంలో కళాఖండాల ప్రదర్శనను తుంగతుర్తి ఎమ్మెల్యే సామేల్‌తో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫణిగిరి ప్రాంతంలో గతంలో చేపట్టిన తవ్వకాల్లో పురావస్తు శిల్పాలు లభ్యమయ్యాయన్నారు. భారత పురావస్తు శాఖ ఆదేశంతో గ్రామంలోని గుట్టపైన గతంలో తవ్వగా మిగిలిన మరో రెండు ఎకరాల్లో నూతనంగా తవ్వకాలు చేపట్టేందుకు రూ.43లక్షలు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఆ నిధులతో గుట్టపై 12వ సారి తవ్వకాలు ప్రారంభించామని, 90 రోజుల పాటు ఈ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. రూ.2 కోట్లతో శాశ్వత మ్యూజియంతో పాటు అతిథి గృహం ఏర్పాటు చేస్తే అంతర్జాతీయ పర్యాటకులను ఆకట్టుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. ప్రస్తుతం ఫణిగిరికి చెందిన కొన్ని కళాఖండాలు దక్షణకొరియా, అమెరికా దేశాల్లో ప్రదర్శనలో ఉన్నాయన్నారు. ఫణిగిరి ప్రాంతంలో క్రీస్తు పూర్వం 1వ శతాబ్దం నుంచి క్రీస్తుశకం 3వ శతాబ్దం వరకు బౌద్ధం విలసిల్లిందన్నారు.

అభివృద్ధికి కృషి చేస్తా: ఎమ్మెల్యే సామేల్

ఫణిగిరి గుట్ట అభివృద్ధికి కృషి చేస్తానని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. ఫణిగిరి గ్రామంలో పురావస్తు శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజారామయ్యర్, వారసత్వ సంచాలకులు భారతి హోళికెరితో కలిసి తాత్కాలిక మ్యూజియంలోని శిల్పఖండాల ప్రదర్శనను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాచీన ఫణిగిరి బౌద్ధ క్షేత్రాన్ని అభివృద్ధిచేసి విదేశాల పర్యాటకులను ఆకర్షించేందుకు సీఎం రేవంత్‌రెడ్డితో మాట్లాడి ప్రత్యేక నిధులు మంజూరు చేయిస్తానన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్ వెంకటరావు, పురావస్తు శాఖ డిప్యూటీ డైరెక్టర్లు నాగరాజు, నారాయణ, అసిస్టెంట్ డైరెక్టర్ మల్లు నాయక్ పాల్గొన్నారు.

చివరి శ్వాస వరకు కాంగ్రెస్‌లోనే ఉంటా

సూర్యాపేట టౌన్, మార్చి 11: చివరి శ్వాస వరకు కాంగ్రెస్ పార్టీలోనే సీఎం రేవంత్‌రెడ్డి వెంటే ఉంటానని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పార్లమెంట్ టికెట్ ఇస్తామని అధిష్ఠానం తనకు హామీ ఇచ్చిందని, ప్రస్తుతం టిక్కెట్ ఇవ్వలేదన్నారు. పార్టీ నిర్ణయం బాధకలిగించినా అధిష్ఠానం నిర్ణయానికి కట్టుబడి ఉంటానని స్పష్టం చేశారు. తన ఎదుగుదలను చూసి ఓర్వలేకనే రాజకీయ ప్రత్యర్థులు తనపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఆరోపించారు. ఎలాంటి కారణాలు, ఆధారాలు లేకుండా కథనాలు రాయడం, సోషల్ మీడియాలో ప్రచారం చేయడం వంటివి చేస్తున్నారని, అటువంటి వారిపై పరువునష్టం దావా వేస్తానని తెలిపారు. పార్టీ మార్పు ప్రచారం ప్రత్యర్థుల కుట్ర మాత్రమేనని, తన ఱాజకీయ జీవితం తెరిచిన పుస్తకమని స్పష్టం చేశారు. తనను ఏపార్టీ నాయకులు సంప్రదించలేదని, ఆ ధైర్యం ఎవరికీ లేదన్నారు. తుది శ్వాస వరకు కాంగ్రెస్‌తోనే ఉంటానన్నారు. మున్ముందు కాంగ్రెస్ పార్టీలో తనకు సముచిత స్థానం కల్పిస్తామని ఏఐసీసీ, పీసీసీ నుంచి స్పష్టమైన హామీ లభించిందన్నారు. కార్యక్రమంలో నాయకులు పెద్దిరెడ్డి రాజా, గట్టు శ్రీనివాస్, గోదాల రంగారెడ్డి, కౌన్సిలర్లు షఫీవుల్లా, వెలుగు వెంకన్న, స్వామినాయుడు, తండు శ్రీనివాస్‌గౌడ్, వల్దాస్ దేవేందర్, పిల్లల రమేష్‌నాయుడు, బొజ్జ సంజయ్ పాల్గొన్నారు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న పటేల్ రమేష్‌రెడ్డి

విద్యార్థులకు ఏ సమస్యలు వచ్చినా పరిష్కరిస్తా

సూర్యాపేట రూరల్: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఏ సమస్య వచ్చినా పరిష్కరిస్తానని టీపీసీసీ కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి అన్నారు. పాఠశాలలో తాగునీటి సమస్య ఉందని గతంలో విద్యార్థులు పటేల్ రమేష్‌రెడ్డి దృష్టికి తీసుకురాగా, సమస్యను పరిష్కారిస్తానని హామీ ఇచ్చారు. ఈ మేరకు వాటర్ ట్యాంకులను నిర్మించగా, సోమవారం వాటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కస్తూర్బా పాఠశాలను దత్తత తీసుకుంటానని పాఠశాలలో ఏ సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకురావాలని కోరారు. అనంతరం తన మిత్రుడు సురేష్ సొంత ఖర్చులతో సమకూర్చిన 20 ట్యూబ్ లైట్లను పాఠశాలకు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్ బాబు, దయానంద్, కాంగ్రెస్ నాయకుడు గట్టు శ్రీనివాస్ పాల్గొన్నారు.

తొలిదశ ఉద్యమకారులను విస్మరించిన కేసీఆర్



సమావేశంలో మాట్లాడుతున్న చక్రహరి రామరాజు

హుజూర్‌నగర్, మార్చి 11: తెలంగాణ తొలి ఉద్యమకారులను మాజీ సీఎం కేసీఆర్ విస్మరించారని తొలి ఉద్యమకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చక్రహరి రామరాజు, జిల్లా అధ్యక్షుడు బొమ్మిడి లక్ష్మీనారాయణ అన్నారు. సోమవారం పట్టణంలో తొలి ఉద్యమకారుల సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు ముత్తినేని వెంకటేశ్వరరావు అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తెలంగాణ తొలి ఉద్యమకారులను తెలంగాణ సమరయోధులుగా గుర్తించాలని, ఉచిత వైద్యం, పింఛను, ఇంటి స్థలం, గుర్తింపు కార్డులు మంజూరుచేయాలన్నారు. స్వాతంత్ర్యం ఉద్యమం తర్వాత 1969లో 350 మంది ఉద్యమకారులు చనిపోయి అతిపెద్ద ఉద్యమంగా చరిత్ర పుటల్లో నిలిచిందన్నారు.సీఎం రేవంత్‌రెడ్డి తొలి ఉద్యమకారులను గుర్తించి ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో రైస్ మిల్లర్ ఎం.వెంకటేశ్వరరావు, కామిశెట్టి శేషగిరి, పోతుగంటి సత్యనారాయణ, శాంత, పారేపల్లి నర్సింహారావు, పెండ్యాల నాగేందర్, కె.సీతారాంరెడ్డి, దొంతగాని సత్యనారాయణ, నర్సయ్య, వెంకటయ్య, విద్యాసాగర్, విశ్వేశ్వరరావు, దొడ్డా సత్యనారాయణ, గోపాల్, వేముల వెంకటేశ్వర్లు, సత్తార్ సత్యనారాయణ పాల్గొన్నారు.

అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు నిర్మిస్తాం

కోదాడ రూరల్, మార్చి 11: మండలంలో అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు నిర్మిస్తామని ఎంపీపీ మల్లెల రాణిబ్రహ్మయ్య, జడ్పీటీసీ కృష్ణకుమారి అన్నారు. మండలంలోని యర్రారం గ్రామంలో రూ.8 లక్షలతో నిర్మిస్తున్న సీసీరోడ్డు పనులకు సోమవారం ఆమె శంకుస్థాపన చేసి మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వీరేపల్లి సుబ్బారావు, భాషబోయిన భాస్కర్, గ్రామ ప్రత్యేక అధికారి నాగేంద్రబాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు వరప్రసాద్‌రెడ్డి, రేపూరి వెంకటాచారి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

చిల్లేపల్లి పీఏసీఎస్ చైర్మన్‌గా రమణారెడ్డి



రమణారెడ్డి

నేరేడుచర్ల, మార్చి 11: చిల్లేపల్లి పీఏసీఎస్ చైర్మన్‌గా మల్లిరెడ్డి రమణారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. చిల్లేపల్లి చైర్మన్‌గా పనిచేసిన అనంతు శ్రీనివాస్‌పై అవినీతి ఆరోపణలు రావడంతో రాజీనామా చేశాడు. అనంతరం అధికారులు చైర్మన్ ఎన్నిక కోసం నోటిఫికేషన్ విడుదల చేశారు. సోమవారం ఎన్నికల అధికారిగా ఇందిర వ్యవహరించారు. చైర్మన్ అభ్యర్థిగా సభ్యులు రమణారెడ్డి ఒక్కరినే బలపర్చడంతో ఎన్నిక ఏకగ్రీవమైనట్లు ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన మల్లిరెడ్డి రమణారెడ్డి గెలుపొందడంతో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బాణసంచా కాల్చి సంబురాలు నిర్వహించారు. ఈ సంద ర్భంగా రమణారెడ్డిని సన్మానించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ రాపోలు నర్సయ్య, కాంగ్రెస్‌మండల అధ్యక్షుడు కొణతం చిన వెంకటరెడ్డి, నాయకులు కొంజేటి జ్యోతిబాబు, చింతమళ్ల సైదులు, పారేపల్లి సత్యనారాయణ, వల్లపరెడ్డి, వెంకన్న, కొడిద మనోజ్, వెంకటరెడ్డి, ఇరుగు నాగరాజు, బొరిగల నాగరాజు పాల్గొన్నారు.

'ఎస్సారెస్పీ జలాలను విడుదల చేయాలి'

నూతన్‌కల్, మార్చి 11: ఎండుతున్న వరి పైర్లను కాపాడడానికి ప్రభుత్వం వెంటనే ఎస్సారెస్పీ జలాలను విడుదల చేయాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు గంటా నాగయ్య, పెద్దింటి రంగారెడ్డి కోరారు. ఈ మేరకు సోమవారం తహసీల్దార్ శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎండలకు భూగర్భ జలాలు అడుగంటాయని, ప్రభుత్వం చెరువులను నింపి రైతులను ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు గంటా నాగయ్య, పెద్దింటి రంగారెడ్డి, దేశోజు మధు, అశోక్ పాల్గొన్నారు.

'ఎండిన చెరువుల లీజులు రద్దుచేయాలి'

హుజూర్‌నగర్, మార్చి 11: జిల్లాలో ఎండిపోయిన చెరువులు, కుంటల లీజులను రద్దుచేయాలని మత్స్యకారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు శీలం శ్రీను కోరారు. సోమవారం పట్టణంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మత్స్య కార్మిక శాఖతో కార్మికులకు ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. గత ప్రభుత్వం నాణ్యమైన చేప పిల్లలు ఇవ్వలేదన్నారు. సమావేశంలో చింతకాయల రాము, పిట్టల నాగేశ్వరరావు, సీతయ్య, వెంకన్న పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ కార్మికుల వేతనాలు పెంచాలి

సూర్యాపేట(కలెక్టరేట్), మార్చి 11: గ్రామ పంచాయతీ కార్మికులకు నెలకు రూ.26వేల వేతనం ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న వేతనాలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. సోమవారం సూర్యాపేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కార్యాలయ సిబ్బందికి అందజేశారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు రాంబాబు, శ్రీను, సాగర్, భిక్షం, వెంకన్న, వెంకటమ్మ, ఎల్లమ్మ, శ్రీనునాయక్, రజనీ, సైదులు, విజయ్‌కుమార్, నర్సయ్య పాల్గొన్నారు.

నీటి ఎద్దడి లేకుండా చూడాలి

మఠంపల్లి, మార్చి 11: వేసవి కాలం వచ్చినందున ప్రభుత్వం సాగర్ నీటిని విడుదల చేసి గ్రామాల్లో, తండాల్లో తాగునీటి ఎద్దడి రాకుండా చూడాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు భూక్య పాండునాయక్ కోరారు. సోమవారం మఠంపల్లిలోని సీపీఎం కార్యాలయంలో జరిగిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం స్పందించి వెంటనే సమస్యను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో జగన్మోహన్‌రెడ్డి, సీపీఎం, సీఐటియూ మండల కార్యదర్శులు మాలోతు బాలునాయక్, సయ్యద్ రన్‌మియా, పి.రాము, కె.కోటయ్య పాల్గొన్నారు.



సూర్యాపేట అర్బన్: జిల్లాలో సోమవారం మొదటి సంవత్సరం ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. 32 పరీక్ష కేంద్రాల్లో జనరల్ విభాగంలో 7433 మంది విద్యార్థులకు 7041 మంది హాజరుకాగా, 392 మంది గైర్హాజరయ్యారు. అదేవిధంగా ఒకేషనల్ విభాగంలో 1874మంది విద్యార్థులకు 1568మంది హాజరుకాగా 306 మంది గైర్హాజరైనట్లు డీఐఈవో కృష్ణయ్య తెలిపారు.

హుజూర్‌నగర్: పట్టణంలో కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేస్తున్నందున గాంధీపార్క్, పీర్లకొట్టం, తిలక్‌నగర్ ప్రాంతాల్లోని నాలుగు వార్డుల్లో విద్యుత్ సరఫరాను మంగళవారం నిలిపివేస్తున్నట్లు ఏఈ రాంప్రసాద్‌గౌడ్ తెలిపారు. సోమవారం పట్టణంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మంగళవారం ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం నాలుగు గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నామన్నారు.

● దళితులు ఉన్నత స్థాయికి చేరుకోవాలని మాజీ జడ్పీటీసీ గల్లా వెంకటేశ్వర్లు, గ్రంథాలయ కమిటీ మాజీ చైర్మన్ ఇట్టిమళ్ల బెంజిమెన్, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు కస్తాల సైదులు కోరారు. హుజూర్‌నగర్‌లోని టౌన్‌హాల్‌లో కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో హైకోర్టు ఏజీపీగా ఎంపికైన లచ్చిమళ్ల సందీప్, గురుకుల పాఠశాల లెక్చరర్లుగా ఎంపికైన కస్తాల వెంటరమణ, కస్తాల రమేష్‌లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జ్ఞానయ్య, రాములు, బాబూరావు పాల్గొన్నారు.

నేరేడుచర్ల: వ్యవసాయ పొలాల్లో విద్యుత్ తీగలు కిందకు ఉంటే రైతులు వెంటనే విద్యుత్ సిబ్బందికి తెలియజేయాలని ట్రాన్స్‌కో నేరేడుచర్ల ఏఈ పందిరి శ్రీనివాస్ ఒక ప్రకటనలో కోరారు.

మఠంపల్లి: మండలంలోని మట్టపల్లి క్షేత్రంలో లక్ష్మీనృసింహుని నిత్య కల్యాణాన్ని సోమవారం వైభవంగా నిర్వహించారు. పూజల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఈవో నవీన్, అర్చకులు పాల్గొన్నారు.

మేళ్లచెర్వు: పరిశ్రమల్లో పనిచేసే కార్మికులు వ్యక్తిగత భద్రతపై దృష్టి సారించాలని డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ శ్రీదేవి అన్నారు.53వ జాతీయ భద్రతా వారోత్సవాలు-2024 ముగింపు సమావేశాలను సోమవారం మండల కేంద్రంలోని మైహోం పరిశ్రమలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో ప్లాంట్ హెడ్ శ్రీనివాసరావు, సంస్థ జీఎం నాగేశ్వరరావు, సేఫ్టీ హెడ్ సూర్యనారాయణ, వేణు, ఉద్యోగులు, పాల్గొన్నారు.

మేళ్లచెర్వు: మండలంలోని హేమ్లాతండాలో మంచినీటి సమస్య పరిష్కరించాలని ఆ గ్రామస్థులు కోరారు. ఈ మేరకు ఎంపీడీవోకు, నీటి పారుదల శాఖ ఏఈకి సోమవారం వినతిపత్రం అందజేశారు. తమ గ్రామానికి మిషన్ భగీరథ నీరు అందించాలని కోరారు. కార్యక్రమంలో భూక్యా రమేష్, సైదా, వినోద్, వంశీ, ఆనంద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మునగాల రూరల్: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు రిటైర్డు హెచ్‌ఎం ఎస్‌కే జానీమియా పెన్నులు, ప్యాడ్లు బహూకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. కార్యక్రమంలో సీతారామరాజు, సత్తార్, జ్యోతి, జాఫర్, గోవర్ధన్ పాల్గొన్నారు.

మద్దిరాల: తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర నాయకుడు తొట్ల మల్సూర్ ఆశయ సాధనకు కృషి చేయాలని కమ్యూనిస్టు నాయకులు బొమ్మగాని శ్రీనివాస్, పులుసు సత్యం అన్నారు. మల్సూర్ వర్ధంతి సందర్భంగా సోమవారం మద్దిరాల మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. రజాకార్లకు వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో మల్సూర్ క్రియాశీలకంగా పనిచేశారని కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు తొట్ల ప్రభాకర్, మూరగుండ్ల లక్ష్మయ్య, కల్లెపల్లి భాస్కర్, రేగట్టె లింగయ్య, బూర వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మద్దిరాల: ఎలక్టోరల్ బాండ్ల విషయంలో సుప్రీంకోర్టు తీర్పును ఉల్లంఘించి ఎస్‌బీఐని మోదీకి తాకట్టుపెట్టిన చైర్మన్‌ను వెంటనే అరెస్టు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కోట గోపి కోరారు. సోమవారం మద్దిరాల మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎలక్టోరల్ బాండ్లను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో ఎన్నికల బాండ్లను తీసుకోని ఏకైక పార్టీ సీపీఎం మాత్రమేనని అన్నారు. కార్యక్రమంలో నాయకులు పులుసు సత్యం, కల్లెపల్లి భాస్కర్, పోలోజు సైదులు, యాదగిరి పాల్గొన్నారు.

తిరుమలగిరి: కుష్ఠు వ్యాధి నివారణకు కృషి చేయాలని డాక్టర్ మల్లెల వందన కోరారు. ఈ నెల 24వరకు జరిగే కుష్ఠు నిర్ధారణ కార్యక్రమంపై తిరుమలగిరి పీహెచ్‌సీలో ఆరోగ్య సిబ్బందికి, ఆశా కార్యకర్తలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సీహెచ్‌వో బిచ్చునాయక్ పాల్గొన్నారు.

తిరుమలగిరి రూరల్: మండలంలోని తొండ గ్రామ ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు పద్మారెడ్డి, కందుకూరి లక్ష్మయ్య నోట్ బుక్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో కోశాధికారి సురేష్, మాజీ అధ్యక్షుడు రాంచంద్రగౌడ్, పాఠశాల హెచ్‌ఎం అశోక్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

● 'ఉపాధి' కూలీలు సమయపాలన పాటించి పనులు చేయాలని టెక్నికల్ అసిస్టెంట్ విజయ్‌కుమార్ అన్నారు. తిరుమలగిరి మండలంలోని రాఘవపురం గ్రామంలో పని ప్రదేశంలో 'ఉపాధి' కూలీలతో ఆయన మాట్లాడారు. వేసవికాలం వచ్చినందున ఉదయం ఏడు గంటల నుంచి 12గంటల వరకు పనిచేసి కూలి రూ.270 పొందాలన్నారు. కార్యక్రమంలో ఎఫ్‌ఏ వెంకన్న పాల్గొన్నారు.

నూతన్‌కల్: తెలంగాణ సాయుధ పోరాట యోధుడు తొట్ల మల్సూర్ ఆశయ సాధనకు కృషి చేయాలని సీపీఎం నాయకుడు కొలిశెట్టి యాదగిరిరావు, సీపీఐ జిల్లా నాయకుడు తొట్ల ప్రభాకర్‌గౌడ్ కోరారు. సోమవారం మల్సూర్ 25వ వర్ధంతి కార్యక్రమాన్ని వేర్వేరుగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలోశంకర్‌రెడ్డి, పులుసు సత్యం, వెంకన్న పాల్గొన్నారు.

● ఎండ నుంచి కాపాడుకోవడానికి చిరు వ్యాపారులకు లయన్స్ క్లబ్ తరఫున గొడుగులు అందించడం అభినందనీయమని తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్‌రెడ్డి అన్నారు. నూతనకల్ మండల కేంద్రంలో చిరు వ్యాపారులకు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు నాగుల్ మీరాతో కలసి రోడ్డు పక్కన ఉన్న చిరు వ్యాపారులకు గొడుగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో నారాయణరెడ్డి, కృష్ణయ్య, వెంకట్‌రెడ్డి, సంజీవరెడ్డి పాల్గొన్నారు.